# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనం శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 137 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, మంగళవారం - 03 - సెప్టెంబర్ - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ప్రయాణికులకు అలర్ట్.. పలు రైళ్లు రద్దు..

- హైదరాబాదు నుండి విశాఖపట్నం రావాల్సిన మూడు ట్రైన్లు రద్దు.
- జాతీయ రహదారిపై వరద నీరు రావడంతో ట్రాఫిక్ భారీగా స్తంభించింది.
- జాతీయ రహదారిపై నందిగామ వద్ద ఐతవరం వద్ద వరద ప్రభావం ఉధృతంగా వస్తోంది.



## తిరుమలలో నెల రోజుల్లో విశేషంగా..



తిరుమలలో భక్తుల రద్దీలో మార్పు లేదు. తాకిడి కొనసాగుతోంది. శ్రావణమాసం చివరి శనివారం కావడం వల్ల భక్తులు తిరుమలకు పోటెత్తారు. 81,207 మంది స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 31,414 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.53 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అయిదు కంపార్టుమెంట్లల్లో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వ దర్శనానికి

## విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ

ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో ఆదివారం నాగ్‌పూర్‌కు దారి మళ్లించారు

భద్రతా సంస్థలు విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాయని,



# భారీ వర్షాలతో ఏపీ ప్రభుత్వం అలర్ట్

భారీ వర్షాల వల్ల రాష్ట్రం అతలాకు తలమైందని అన్నారు. 14 నియోజకవర్గాల్లో 20 సెంటి మీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు. 1.50 లక్షల హెక్టార్లల్లో వరి పంట, ఉద్యాన పంటలూ నష్టపోయాయని చెప్పారు. కృష్ణా, గుంటూరు జిల్లాలపై ప్రభావం పడు తుందదని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు భారీ వర్షాలతో ప్రాజెక్టులన్నీ నీటితో నిండిపోయాయని సీఎం

అమరావతి: ఆంధ్రప్రదేశ్?లో కురుస్తున్న భారీ వర్షాలతో ఏపీ ప్రభుత్వం అలర్ట్ అయింది. సహాయక చర్యలను ముమ్మరం చేసింది. భారీ వర్షాలపై ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రం అతలాకుతలమైందని అన్నారు. ఈ మేరకు



వివరాలు 2లో..

రేపు(సోమవారం) విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలు కూడా సెలవు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యల నిమిత్తం లంక గ్రామాలకు అవసరమైతే హెలీకాప్టర్లు పంపుతామని అన్నారు. బాధితులకు ఆపన్న హస్తం కాగా, బాధితులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ఆపన్నహస్తం అందించనున్నారు. ఇందులో భాగంగానే 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు బాధితులకు ఇస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు.

## గుడ్లవల్లేరు ఘటనపై మంత్రి లోకేష్



ఇంజినీరింగ్ కాలేజీలో రహస్య కెమెరాలు లేవని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

"మీడియా తప్పుదారి పట్టించే కథనాలను అందించడం కంటే నిజాన్ని చూపించడంపై దృష్టి పెట్టాలి,"

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో కెమెరాలు దాచిపెట్టారంటూ వస్తున్న ఆరోపణలను మంత్రి నారా లోకేష్ ఖండించారు. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో రహస్య కెమెరాలు లేవని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇటీవలి వివాదాన్ని నిరాధారమని అన్నారు. గుడ్లవల్లేరు దుమారంపై లోకేష్ స్పందిస్తూ.. ఆరోపణలకు ఎలాంటి వీడియోలు,

## భారీ వర్షాలు.. కలెక్టర్లకు పముఖ్యమంత్రి కీలక ఆదేశాలు..



- వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,
- గ్రామాల్లో విద్యా సంస్థలకు సెలవులను ప్రకటించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
- ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన తర్వాత మీడియాతో డిప్యూటీ సీఎం మాట్లాడారు.

ఖమ్మం, సెప్టెంబర్ 1: రాష్ట్రంలో కురుస్తున్న

## భారీ వర్షాల వల్ల ఆంధ్రప్రదేశ్ అతలాకుతలమైంది




వివరాలు 2లో..

కొన్ని ప్రాంతాల్లో ఎన్నడూ పడనంత వర్షం పడిందని తెలిపారు.

బుడమేరుకు పెద్ద ఎత్తున వరద వస్తోందని, 1.50 లక్షల హెక్టార్లల్లో వరి పంట, ఉద్యాన

అమరావతి : భారీ వర్షాల వల్ల ఆంధ్రప్రదేశ్ అతలాకుతలమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్నడూ పడనంత వర్షం పడిందని తెలిపారు. ఇవాళ ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ ఏపీలోని 14 నియోజకవర్గాల్లో 20 సెంటి మీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని చెప్పారు. వత్సవాయి, జగ్గయ్యపేట వంటి ప్రాంతాల్లో 30 శాతం వర్షపాతం నమోదైందని చంద్రబాబు నాయుడు తెలిపారు. జాతీయ రహదారులు స్తంభించి పోయాయని,

# తెలంగాణ, ఆంధ్రాలో వర్షం బీభత్సం..

- కోస్తా రాష్ట్రంలో రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉంది.
- తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.
- వర్షాలకు సంబంధించిన సంఘటనల్లో ఎనిమిది మంది మరణించారు.
- రాష్ట్రవ్యాప్తంగా ఆస్తులకు నష్టం వాటిల్లినట్లు సమాచారం.
- లోతట్టు ప్రాంతాల నుండి అనేక మంది నివాసితులు సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డారు.



2లో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తీవ్ర వరదలు, కొండచరియలు విరిగిపడటం, ఆస్తులకు నష్టం, సాధారణ జనజీవనం స్తంభించింది. అనేక లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లు నీటిలో చిక్కుకున్నాయి.

## అర్ధరాత్రి విరుచుకుపడ్డ ఉక్రెయిన్..



158 డ్రోన్లను కూల్చేసిన రష్యా

యుద్ధం మొదలైన తర్వాత ఉక్రెయిన్ జరిపిన అతిపెద్ద డ్రోన్ దాడుల్లో ఇది

బ్రయాన్స్క్ ప్రాంతం భూభాగంపై భారీ యూఏవీ డ్రోన్‌ను మా దళాలు తప్పి కొట్టాయని

మాస్కో: రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య డ్రోన్ల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే మాస్కో సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా దూసుకొచ్చిన 158 ఉక్రెయిన్ డ్రోన్లను

## భారీ వర్షాల వేళ ఇరిగేషన్ శాఖ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

దీంతో ఎల్లంపల్లి గేట్లు ఎత్తి నీటిని గోదావరిలోకి వదులుతున్నారు.

దీంతో ఎల్లంపల్లి గేట్లు ఎత్తి నీటిని గోదావరిలోకి వదులుతున్నారు.



వివరాలు 2లో..

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. వరదలు ముంచెత్తున్నాయి. దాదాపు చెరువులన్నీ నిండిపోగా.. నదులు, వాగులు, వంకలు వరదలతో ఉప్పొంగుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాలతో వచ్చిన వరద నీటిని వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాలకు వినియోగించుకోవాలంటూ ఇరిగేషన్ అధికారులను సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులు కుంటల్లో నీటిని నిల్వ చేయాలని సూచన చేశారు. ఎగువన కురిసిన వర్షాలతో పాటు కడెం నుంచి వస్తున్న వరదతో పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండింది. దీంతో ఎల్లంపల్లి గేట్లు ఎత్తి నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. మరోవైపు ఎల్లంపల్లికి వచ్చిన వరద నీటిని వీలైనంత మేరకు లిఫ్ట్ చేయాలని, రోజుకు ఒక టీఎంసీ తగ్గకుండా డ్రా చేయాలని అధికారులు ఆదేశించారు.

## విజయవాడలో రికార్డు స్థాయి వర్షపాతం..

30 ఏండ్లలో ఇదే ఫస్ట్ టైమ్!



- రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు విజయవాడ నగరం తడిసిముద్దయింది.
- 30 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా ఒక్కరోజే 29 సెం.మీ. వర్షపాతం పడింది.
- కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది.

## ప్రజల ప్రాణాలు కాపాడటమే ప్రభుత్వ కర్తవ్యం: చంద్రబాబు

- వరద పరిస్థితుల నేపథ్యంలో విపత్తు నిర్వహణ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష
- వర్షాలు, వరదల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు.
- ప్రకాశం బ్యారేజీకి 8.8 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది.
- రాష్ట్ర వ్యాప్తంగా 107 క్యాంపులు పెట్టాం.. 17 వేల మందిని తరలించాం.



వివరాలు 2లో..

అమరావతి: ఎడతెరిపిలేని వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కాపాడటమే ప్రభుత్వ కర్తవ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. వరద పరిస్థితుల నేపథ్యంలో విపత్తు నిర్వహణ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాజా టోల్‌గేట్, జగ్గయ్యపేటలో ముంపు ఎక్కువగా ఉందన్నారు. విజయవాడ, గుంటూరులో 37 సెంటీమీటర్ల వర్షం కురవడం అసాధారణమని, అందుకే ముంపు ప్రాంతాల సంఖ్య పెరిగిందని చెప్పారు. గుంటూరు, విజయవాడలో సహాయక చర్యలు చేపట్టామన్నారు. "అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నాం. వర్షాలు, వరదల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకరు గల్లంతయ్యారు. కొండచరియలు పడటం, కారులో చనిపోవడం, వాగులో కారు కొట్టుకుపోయి ముగ్గురు చనిపోవడం బాధాకరం.

## విజయవాడలో రికార్డు స్థాయి వర్షపాతం..

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీలో రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు విజయవాడ నగరం తడిసిముద్దయింది. శనివారం రాత్రి నుంచి రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. 30 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా ఒక్కరోజే 29 సెం.మీ. వర్షపాతం పడింది. భారీ వర్షాల కారణంగా రోడ్లన్నీ జలమయమైపోయాయి. సింగ్‌నగర్, పైపుల రోడ్డు, సుందరయ్య నగర్, కండ్రిగ, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాలన్నీ వరద నీటితో నిండిపోయాయి. ఆటో నగర్ నుంచి బెంజి సర్కిల్ వరకు, విజయవాడ శివారు కండ్రిగ దగ్గర రహదారిపై భారీగా వరద ప్రవహిస్తోంది. దీంతో విజయవాడ, నూజివీడు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. జలమయమయ్యాయి. కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ఈ నేపథ్యంలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని మంత్రి నారాయణ ఆదివారం ఉదయం పరిశీలించారు. ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడం బాధాకరమని మంత్రి నారాయణ విచారం వ్యక్తంచేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రమాదాల నివారణకు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు.

## ప్రజల ప్రాణాలు కాపాడటమే ప్రభుత్వ కర్తవ్యం: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

పులిచింతల నుంచి ప్రవాహం ఎక్కువగా వస్తోంది. ప్రకాశం బ్యారేజీకి 8.8 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. బుడమేరు వల్ల వీటీపీఎస్‌లో విద్యుదుత్పత్తి ఆగింది. ప్రకాశం బ్యారేజీ కింద పలు చోట్ల గట్లు బలహీనంగా ఉన్నాయి. గట్లు బలహీనంగా ఉన్న చోట్ల ఇసుక బస్తాలు వేస్తున్నాం. వర్షాల వల్ల పంటలు బాగా దెబ్బతిన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 107 క్యాంపులు పెట్టాం.. 17 వేల మందిని తరలించాం. ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. వరదముంపు ప్రాంతాలకు బోట్లు పంపించాం. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎక్కడిక్కడ ఏర్పాట్లు చేశాం. భవిష్యత్‌లో ఇలాంటి విపత్తులు రాకుండా చర్యలు చేపడతాం. ప్రజల ప్రాణాలు కాపాడటమే మా తక్షణ కర్తవ్యం. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా సత్వర చర్యలు చేపడుతున్నాం. వరద ప్రాంతాల్లో బియ్యం, పప్పు, నూనె, పంచదార, కూరగాయలు పంపిణీ చేస్తున్నాం. మత్స్యకారుల కుటుంబానికి 50 కిలోల బియ్యం ఇస్తున్నాం. సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాం. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం. పంటలు నష్టపోయిన వారికి పరిహారం అందిస్తాం.

గుడ్లవల్లేరు ఘటనపై విచారణ కొనసాగుతోంది

గుడ్లవల్లేరు కళాశాల ఘటనపై విచారణ కొనసాగుతోంది. ఆడపిల్లల రక్షణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రమంతా ఏదో జరిగిపోతోందని ప్రచారం చేయడం దారుణం. ఆడబిడ్డలపై దుష్ప్రచారం చేయడం మంచిదికాదు. దిల్లీ సాంకేతిక నిపుణుల సాయం తీసుకుంటున్నాం. అనుమానం ఉన్నవారిని ఫోన్లు, కంప్యూటర్లు తనిఖీ చేస్తాం. గుడ్లవల్లేరు ఘటనపై ఆధారాలుంటే పోలీసులకు ఇవ్వాలి" అని చంద్రబాబు అన్నారు.

## భారీ వర్షాల వేళ ఇరిగేషన్ శాఖ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

నంది, గాయత్రి పంప్ హౌస్‌ల ద్వారా లిఫ్ట్ చేసి రిజర్వాయర్లు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యామ్‌తో పాటు రంగనాయక్ సాగర్, మల్లన్న సాగర్ వరకు జలాశయాల్లోకి ఏకధాటిగా నీటిని లిఫ్ట్ చేయాలని ఆదేశించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు సామర్థ్యం 20 టీఎంసీలు కాగా ప్రస్తుతం 18.45 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కడెం ప్రాజెక్టు నుంచి ప్రవాహం ఉద్ధృతంగా వస్తుండటంతో నంది, గాయత్రి పంప్ హౌస్‌ల ద్వారా మిడ్ మానేరుకు నీటిని అధికారులు పంపిస్తున్నారు. ఇక మిడ్‌మానేరు ప్రాజెక్టు సామర్థ్యం 27 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15 టీఎంసీల నీటి నిల్వ ఉంది. అక్కడి నుంచి 14 వేల క్యూసెక్కులకు పైగా లోయర్ మానేరు డ్యామ్‌కు, మరో 6,400 క్యూసెక్కులు అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా రంగనాయక్ సాగర్‌కు తరలిస్తున్నారు. మరోవైపు రంగ నాయక సాగర్ నుంచి నీటిని పంపింగ్ చేసి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నింపాలని, అక్కడి నుంచి సింగూర్ ప్రాజెక్ట్, నిజాంసాగర్ ప్రాజెక్ట్ వరకు నీటిని తరలించాలని ఆదేశించారు. కేంద్ర జల సంఘం మార్గదర్శకాల ప్రకారం మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లలో సాధ్యమైనంత వరకు నీటిని నిల్వ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మల్లన్నసాగర్‌లో గరిష్ఠంగా 18 నుంచి 20 టీఎంసీలు, కొండపోచమ్మ సాగర్‌లో 10 టీఎంసీలు నిల్వ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అన్ని ముందు జాగ్రత్తలు పాటించాలని ఆయన అప్రమత్తం చేశారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగు ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలించాలని ఆయన సూచనలు చేశారు.

## ప్రయాణికులకు అలర్ట్.. పలు రైళ్లు రద్దు..

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం, సెప్టెంబర్ 1: భారీ వర్షాల కారణంగా విజయవాడ డివిజన్‌లో చాలా చోట్ రైల్వే ట్రాక్స్ పూర్తి దెబ్బ తిన్నాయి. దీంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆయా ప్రాంతాలకు రైళ్ల ప్రయాణాలు సాగలేని పరిస్థితి నెలకొంది. భారీ వరద కారణంగా విజయవాడ డివిజన్లో రాయనపాడు వద్ద రైల్వే ట్రాక్స్ పూర్తిగా దెబ్బ తిన్నాయి. దీంతో పలు రైళ్లను రద్దు చేశారు. విశాఖపట్నం నుంచి వెళ్లాల్సిన తొమ్మిది ట్రైన్స్‌ను క్యాన్సిల్ చేశారు.

రద్దైన రైళ్ల వివరాలు.. విశాఖపట్నం సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్. హైదరాబాద్ షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్. సికింద్రాబాద్ హౌరా పలకనామ ఎక్స్‌ప్రెస్. మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్. విశాఖపట్నం హైదరాబాద్ గోదావరి ఎక్స్‌ప్రెస్.విశాఖపట్నం సికింద్రాబాద్ గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్. విశాఖపట్నం లోకమాన్య టెర్మినల్ ఎక్స్‌ప్రెస్. హైదరాబాదు నుండి విశాఖపట్నం రావాల్సిన మూడు ట్రైన్లు రద్దు. ఏపీ ఎక్స్‌ప్రెస్ దారి మళ్లింపు. బెంగళూరు భువనేశ్వర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రీ షెడ్యూల్ చేశారు. విశాఖ ఎక్స్‌ప్రెస్ రీ షెడ్యూల్ చేశారు. వాహనాలను నిలిపివేస్తున్న పోలీసులు.. ఇదిలాఉండగా.. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వరద నీరు రావడంతో ట్రాఫిక్త భారీగా స్తంభించింది. హైదరాబాద్ వైపు నుంచి వచ్చే వాహనాలను చిలకల్లు లోట్ ప్లాజా వద్ద నిలిపివేస్తున్నారు పోలీసులు. జాతీయ రహదారిపై నందిగామ వద్ద ఐతవరం వద్ద వరద ప్రభావం ఉధృతంగా వస్తోంది. దీంతో అలర్ట్ అయిన అధికారులు ట్రాఫిక్‌ను నిలిపివేస్తున్నారు. ప్రయాణీకులు అందరూ వరద పరిస్థితిని పరిశీలించి ప్రయాణాలు పెట్టుకోవాలని విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు సూచించారు. కాగా, విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలను నందిగామ వద్ద నిలిపివేస్తున్నారు.

## భారీ వర్షాల వల్ల ఆంధ్రప్రదేశ్ అతలాకుతలమైంది

మొదటి పేజీ తరువాయి

రోడ్ల మీదకు నీరొచ్చేసిందని చెప్పారు. నాలుగు సార్లు టెలికాన్ఫరెన్సులు నిర్వహించానని, ప్రభుత్వం రెగ్యులర్ మానిటరింగ్ చేయడం వల్ల ప్రాణ నష్టం తక్కువగా ఉందని తెలిపారు. అయినప్పటికీ తొమ్మిది మరణాలు సంభవించాయని చెప్పారు. ప్రాజెక్టులన్నీ నీటితో నిండిపోయాయని, 1-2 లక్షల క్యూసెక్కుల నీరు వాగుల్లో ద్వారా వచ్చే ప్రమాదముందని తెలిపారు. ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తుతోందని, సోమవారంలోగా ప్రకాశం బ్యారేజీకి 10 లక్షల క్యూసెక్కులకు పైగా వరద వచ్చే సూచనలున్నాయని చెప్పారు. దిగువ ప్రాంతాల్లో సహాయక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుడమేరుకు పెద్ద ఎత్తున వరద వస్తోందని, 1.50 లక్షల హెక్టార్లల్లో వరి పంట, ఉద్యాన పంటలూ నష్టపోయాయని చెప్పారు.

దుష్ప్రచారం చేయడం కరెక్ట్ కాదు

గుడ్లవల్లేరు ఘటన దారుణమని, ఓ ఎస్ఐ విద్యార్థినులతో కొంచెం పద్ధతిగా వ్యవహరించకుంటే బాగుండేది. అన్ని హాస్టళ్లల్లో ఇలా జరుగుతోందని దుష్ప్రచారం చేయడం కరెక్ట్ కాదని తెలిపారు. 300 వీడియోలు ఉన్నాయంటూ ఏదేదో చెబుతున్నారని, ఆడబిడ్డల శీలాన్ని కూడా అహస్యం చేసేలా వ్యవహరిస్తున్నారని చెప్పారు. గుడ్లవల్లేరులో నిజాలను నిగ్గు తేల్చేందుకు ఓ టెక్నికల్ నిపుణుల టీంను వేస్తున్నామని, అనుమానితుల గాడ్జెట్లను పరిశీలిస్తామని తెలిపారు. వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేయడమే కాదు.. కుట్రలు పన్నుతారని చెప్పారు. బాబాయ్ హత్య కేసులో తన విషయంలోనే కుట్ర చేశారని, ఏపీలో జరిగిన వివిధ ఘటనల్లో వైసీపీ ఉందనే అనుమానాన్ని కొట్టిపారేయలేమని తెలిపారు.

## అర్ధరాత్రి విరుచుకుపడ్డ ఉక్రెయిన్..

మొదటి పేజీ తరువాయి



సమర్థవంతంగా కూల్చేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. మాస్కో సహా మరో తొమ్మిది ప్రాంతాలపై అర్ధరాత్రి వేళ ఈ దాడులు జరిగినట్లు తెలిపింది. ఇందులో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని వివరించింది. యుద్ధం మొదలైన తర్వాత ఉక్రెయిన్ జరిపిన అతిపెద్ద డ్రోన్ దాడుల్లో ఇది ఒకటని అధికారులు వెల్లడించారు. ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఉన్న కుర్స్క్, బ్రయాన్స్క్, వొరోనెజ్, బెల్గోరోడ్ ప్రాంతాల్లో 122 డ్రోన్లు కూల్చినట్లు రష్యా అధికారులు తెలిపారు. బ్రయాన్స్క్ ప్రాంతం భూభాగంపై భారీ యూఏవీ డ్రోన్‌ను మా దళాలు తప్పి కొట్టాయని ప్రాంతీయ గవర్నర్ అలెగ్జాండర్ బోగోమాజ్ వెల్లడించారు. ఇక, మూడు డ్రోన్లు కషీరా బొగ్గు ఆధారిత పవర్ స్టేషన్‌ను ఢీకొట్టేందుకు ప్రయత్నించాయని స్థానిక అధికారి తెలిపారు. అయితే ఎటువంటి నష్టం జరగలేదన్నారు. ఈ దాడుల కారణంగా నగర సరిహద్దులోని బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ దెబ్బతిన్నట్లు తెలిపారు. రష్యా వార్తా సంస్థలు సైతం ఈ విషయాన్ని ధృవీకరించాయి. బెల్గోరోడ్‌లోని మూడు నివాస భవనాల్లోని అద్దాలు దెబ్బతినగా, ఒక ప్రైవేటు నివాస యుటిలిటీ భవనం పూర్తిగా ధ్వంసమైందని స్థానిక గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ తెలిపారు.

# తెలంగాణ, ఆంధ్రాలో వర్షం బీభత్సం..

మొదటి పేజీ తరువాయి

ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోస్తా రాష్ట్రంలో రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉంది. అటు హైదరాబాద్‌లో రైలు సేవలకు అంతరాయం ఏర్పడింది. పాఠశాలలు మూసివేయబడ్డాయి. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఆంధ్రప్రదేశ్‌లో.. వర్షాలకు సంబంధించిన సంఘటనలలో ఎనిమిది మంది మరణించారు. లోతట్టు ప్రాంతాల నుండి అనేక మంది నివాసితులు సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డారు. జాతీయ, రాష్ట్ర విపత్తు సహాయ దళాలు, పోలీసులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నందున వివిధ ప్రాంతాల నుండి సుమారు 80 మందిని రక్షించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా శనివారం తన కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకున్న ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రతి జిల్లాకు తక్షణమే రూ.3 కోట్లు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. విజయవాడలోని మొగల్రాజపురంలో కొండచరియలు విరిగిపడి ఐదుగురు చనిపోయారు. మొగల్రాజపురంలో ఒకేచోట కొండచరియలు విరిగిపడ్డాయని, భారీ వర్షానికి రెండు ఇళ్లపై పెద్ద పెద్ద బండరాళ్లు పడ్డాయని అధికారులు తెలిపారు. గుంటూరు జిల్లాలో పొంగిపొర్లుతున్న వాగు దాటుతుండగా కారు కొట్టుకుపోవడంతో ఇంటికి తిరిగి వస్తున్న ఉపాధ్యాయుడు, ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. విజయవాడ, మచిలీపట్నం, గుడివాడ, కైకలూరు, నరసాపురం, అమరావతి, మంగళగిరి, నందిగామ, భీమవరం తదితర ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి.

### రైలు సేవలపై ప్రభావం

దక్షిణ మధ్య రైల్వేలోని అనేక ప్రదేశాలలో ట్రాక్‌లపై వరద నీరు నిలిచిపోవడంతో, అనేక ప్యాసింజర్ రైళ్లు రద్దు చేయబడ్డాయి, పాక్షికంగా రద్దు చేయబడ్డాయి. కొన్ని మళ్లించబడ్డాయి. వరదలు, వర్షం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ-వరంగల్ మార్గంలో రైళ్ల రాకపోకలపై ప్రభావం పడింది. స్థానిక వాగు పొంగిపొర్లడంతో విజయవాడ సమీపంలో ట్రాక్ మునిగిపోవడంతో విజయవాడ-ఖమ్మం మార్గంలో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని తండాలపూసలపల్లి వద్ద మరో వాగు ఉప్పొంగడంతో వరంగల్-ఖమ్మం మార్గంలో రైలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే, కేసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై వర్షపు నీరు ప్రవహించడంతో రైల్వే అధికారులు సమీపంలోని స్టేషన్లలో రైళ్లను నిలిపివేశారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం సమీపంలోని రైల్వే ట్రాక్ కింద ఉన్న కంకర వరద నీటి కారణంగా కొట్టుకుపోవడంతో కేసముద్రం రైల్వే స్టేషన్‌లో రైలులో ప్రయాణికులు చిక్కుకుపోయారు. పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం కావడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఆస్తులకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. వచ్చే రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని చాలా నదులు ఉప్పొంగే అవకాశం ఉందని కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) హెచ్చరించింది. సహాయ చర్యలను సమన్వయం చేయడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ కోసం రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్‌ను ప్రకటించింది, ఇది విపత్తు నిర్వహణ సంస్థలు, ఆరోగ్య శాఖతో సమన్వయంతో పని చేస్తుంది. అత్యవసర వైద్య సేవల కోసం నియంత్రణ గదిని 09190323384168 నంబర్‌కు సంప్రదించాలని ప్రభుత్వం పౌరులకు సూచించింది. డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి (09173864512339), డాక్టర్ ఎంవీ పద్మజ (09183748935490) నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల బృందం సెప్టెంబర్ 3 వరకు కంట్రోల్ రూమ్‌లో అత్యవసర వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షిస్తుందని అధికారులు తెలిపారు. భారత వాతావరణ శాఖ తాజా అప్‌డేట్ ప్రకారం, బంగాళాఖాతంలో భారీ వర్షాలకు కారణమైన అల్పపీడనం సెప్టెంబర్ 1 తెల్లవారుజామున కళింగపట్నం సమీపంలో ఉత్తర ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాలను దాటింది. తదుపరి 24 గంటల్లో ఉత్తర ఆంధ్రప్రదేశ్, దానిని ఆనుకుని దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ మీదుగా వాయువ్య దిశగా కదులుతుంది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కూడా కొనసాగడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమై రవాణాకు అంతరాయం ఏర్పడింది. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. మంత్రులు, ఉన్నతాధికారులతో మాట్లాడిన రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆయా ప్రాంతాల్లోనే ఉండి సహాయక చర్యలను సమన్వయం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సహాయక శిబిరాలకు తరలించాలని, ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు హైదరాబాద్‌లో కంట్రోల్ రూమ్‌లు తెరవాలని ప్రభుత్వం ఆదేశించింది.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనూ ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది.

### హైదరాబాద్‌లో పాఠశాలలు మూతపడ్డాయి

హైదరాబాద్‌లోని జిల్లా అధికారులు భారీ వర్షాల దృష్ట్యా ముందుజాగ్రత్త చర్యగా సెప్టెంబర్ 2 సోమవారం అన్ని నిర్వహణలోని అన్ని ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలను మూసివేయాలని ఆదేశించారు. నారాయణపేట జిల్లాలో, శనివారం - ఆదివారం మధ్య రాత్రి భారీ వర్షం మధ్య వారి ఇల్లు కూలిపోవడంతో 75 ఏళ్ల తల్లి, ఆమె 38 ఏళ్ల కుమార్తె మరణించారు. కామారెడ్డి జిల్లాలో అనేక రహదారులు రవాణాపై ప్రభావం చూపాయి. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను తరలించేందుకు, సహాయక శిబిరాల ఏర్పాటుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శనివారం తెలిపారు. వరద నీరు అనేక ప్రాంతాలను ముంచెత్తడంతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అర్ధరాత్రి మధిర ప్రాంతంలో పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. మహబూబాబాద్, నారాయణపేట, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట, కొమరం భీమ్ ఆసిఫాబాద్, జగిత్యాల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్‌లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వరద ముప్పు పొంచి ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) బృందాలు హైదరాబాద్, విజయవాడల్లో మోహరించాయి.

# భారీ వర్షాలతో ఏపీ ప్రభుత్వం అలర్ట్

మొదటి పేజీ తరువాయి

కొన్ని చోట్ల ఎప్పుడూ పడనంత వర్షం పడిందని చెప్పారు. 14 నియోజకవర్గాల్లో 20 సెంటి మీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని అన్నారు. వత్సవాయి, జగ్గయ్యపేట వంటి ప్రాంతాల్లో 30 శాతం వర్షపాతం నమోదైందని తెలిపారు. జాతీయ రహదారులు స్థంభించిపోయాయని రోడ్ల మీదకు నీరు భారీగా వచ్చిందని అన్నారు. ఈ వర్షాలపై నాలుగు సార్లు టెలీకాన్ఫరెన్సులు నిర్వహించినట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం రెగ్యులర్ మానిటరింగ్ చేయడం వల్ల ప్రాణనష్టం తక్కువగా ఉందని.. కానీ 9 మరణాలు సంభవించాయని.. దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలతో ప్రాజెక్టులన్నీ నీటితో నిండిపోయాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

ప్రకాశం బ్యారేజీకి వరద..

1-2 లక్షల క్యూసెక్కుల నీరు వాగుల ద్వారా వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తుతోందని తెలిపారు. రేపటికల్లా ప్రకాశం బ్యారేజీకి 10 లక్షల క్యూసెక్కులకు పైగా వరద వచ్చే సూచనలున్నాయని అన్నారు. దిగువ ప్రాంతాల్లో సహాయక చర్యలు తీసుకుంటున్నామని.. బండ్స్ పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. బుడమేరుకు పెద్ద ఎత్తున వరద వస్తోందన్నారు. 1.50 లక్షల హెక్టార్లల్లో వరి పంట, ఉద్యాన పంటలూ నష్టపోయాయని చెప్పారు. 17 వేల మందిని క్యాంపులకు తరలించామని వివరించారు. 8 బోట్లు.. రెండు ఛాపర్లు అత్యవసర పరిస్థితుల కోసం సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లోని ప్రజలను త్వరగా రెస్క్యూ చేయగలిగామని అన్నారు. కళింగపట్నంలో తుఫాన్ తీరం దాటితే.. కృష్ణా, గుంటూరు జిల్లాలపై ప్రభావం పడుతుందదని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

గుంటూరు-ఎన్టీఆర్ జిల్లాల్లో 37 శాతం వర్షపాతం నమోదు

28 శాతం మేర సాధారణం కంటే ఎక్కువగా వర్షపాతం నమోదైందని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాలు.. కాల్వకట్టలు ఎక్కడన్నా బలహీనంగా ఉంటే పటిష్ట పరుస్తామని అన్నారు. బుడమేరు వాగును కొల్లేరులో కలిపే పనులను వైసీపీ ప్రభుత్వం సరిగా చేయలేదని విమర్శలు చేశారు. ఫలితంగా వీటీపీఎస్ మునిగిపోయిందని చెప్పారు. దీంతో విజయవాడ మునిగిందని.. గత పాలకులు నిర్వాకం స్పష్టంగా కన్పిస్తోందని మండిపడ్డారు. 50 ఏళు గా పడని వర్షాలు ఇప్పుడు పడ్డాయని చెప్పారు. 37 శాతం వర్షపాతం గుంటూరు-ఎన్టీఆర్ జిల్లాల్లో నమోదైందని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని వారు సహాయక చర్యలకు సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు.

అమరావతిపై దుష్ప్రచారం..

పంట నష్టం అంచనాలో కూడా సాంకేతికతను వినియోగించుకుంటామని చెప్పారు. ముంపునకు గురైన పంటలను త్వరగా లెక్కిస్తామని తెలిపారు. అమరావతి మునిగిపోయిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బుద్ధి ఉంటే ఇలాంటి తప్పుడు ప్రచారం చేయరని మండిపడ్డారు. తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. కొండవీటి వాగు లిఫ్ట్ ద్వారా రాజధాని ముంపును నివారిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## భారీ వర్షాలు.. కలెక్టర్లకు ఉపముఖ్యమంత్రి కీలక ఆదేశాలు..

మొదటి పేజీ తరువాయి

భారీ వర్షాలు నేపథ్యంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఖమ్మం నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి నది తీరం వెంబడి అధికారులు 24/7 అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఖమ్మం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సచివాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిలు పాల్గొన్నారు. వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై దిశానిర్దేశం చేశారు. సోమవారం కూడా రాష్ట్రంలో భారీ వర్షాలు ఉన్నట్టు వాతావరణ శాఖ చేసిన సూచనలను పాటించి లోతట్టు ప్రాంతాలు వరద ప్రభావిత ముంపు గ్రామాల్లో విద్యా సంస్థలకు సెలవులను ప్రకటించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. చెరువుల ఆక్రమణలు తొలగించే పనిలో నిమగ్నమైన హైడ్రా ప్రస్తుతం తొలగింపులను రెండు మూడు రోజుల పాటు విరామం ప్రకటించి ఈ విపత్తును ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీమ్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా తీసుకోవాల్సిన చర్యల గురించి హైడ్రా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. వరద ముప్పు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, అవసరమైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించి తగిన భోజన వసతి, వైద్య సదుపాయం ఏర్పాటు చేయాలని చెప్పారు. వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలను చేపట్టాలని అత్యవసర సేవలకు కావాల్సిన నిధులను ఆర్థిక శాఖ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. వర్షాల నేపథ్యంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఉదయం మధిర తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎన్పీడీసీఎల్ పరిధిలో ఉన్న విద్యుత్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు వెల్లడించారు. విద్యుత్తు, మంచినీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరద నీరు ఉధృతంగా ప్రవహించే రోడ్ల పైన వాహనాలను అనుమతించొద్దని పోలీస్ శాఖను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో శనివారం అర్ధరాత్రి నుంచి పరిస్థితిని స్వయంగా తాను పర్యవేక్షిస్తున్నానని ఉపముఖ్యమంత్రి భట్టి చెప్పారు. మధిర మండలం వంగవీడు గ్రామంలో వాగులో చిక్కుకున్న మత్స్య కార్మికుడు వెంకటేశ్వర్లను రక్షించినట్లు చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్‌గా ఉంది..

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్‌గా ఉన్నదనీ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన తర్వాత మీడియాతో డిప్యూటీ సీఎం మాట్లాడారు. వరద ముంపు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అధికారులను అప్రమత్తం చేసి ముమ్మరంగా సహాయక చర్యలను చేపడుతున్నట్లు వివరించారు. జంట నగరాల్లో వరదల వల్ల ఏర్పడే విపత్తును ఎదుర్కోవడానికి హైడ్రాను సన్నద్ధం చేశామని వెల్లడించారు. ఆపరేషన్ రెస్క్యూ టిమ్ లను అందుబాటులో ఉంచామని చెప్పారు.

## విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ

మొదటి పేజీ తరువాయి

మధ్యప్రదేశ్ జబల్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో ఆదివారం నాగ్‌పూర్‌కు దారి మళ్లించారు. విమానంలో బాంబు బెదిరింపు కారణంగా జబల్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన 6ఈ-7308 విమానం ఆదివారం ఉదయం నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించామని ఎయిర్‌లైన్ పేర్కొంది. నాగ్‌పూర్‌లో విమానం ల్యాండ్ అయిన తర్వాత, ప్రయాణికులను దింపివేసి.. ఆ తర్వాత తనిఖీలు నిర్వహించినట్లు చెప్పింది. విమానంలోని వాష్‌రూమ్‌లో పేపర్‌పై బాంబు బెదిరింపు పేపర్ లభ్యమైందని పోలీసులు తెలిపారు. భద్రతా సంస్థలు విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాయని, అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదన్నారు. ఆ తర్వాత అదే విమానంలో ప్రయాణికులను గమ్యస్థానానికి తరలించనున్నట్లు ఆ అధికారి తెలిపారు. ఈ నెల 22న ముంబయి ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దాంతో విమానాన్ని తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించి.. ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే ఎమర్జెన్సీని ఎత్తివేశారు. విమానంలోని టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై 'ఫ్లైట్‌లో బాంబు ఉంది' అనే సందేశం కనిపించింది. 22న ముంబయి నుంచి తిరువనంతపురం వెళ్తుండగా ఎయిర్ ఇండియా విమానం 657లో హెచ్చరిక పేపర్ గుర్తించినట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒకరు తెలిపారు.

## గుడ్లవల్లేరు ఘటనపై మంత్రి లోకేష్

మొదటి పేజీ తరువాయి

ఆధారాలు లభించలేదని స్పష్టం చేశారు. ఆదివారం మీడియాతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "వీడియోలు లేవు. విద్యార్థులు క్యాంపస్‌లో ఎక్కడా రహస్య కెమెరాలను చూపించలేకపోయారు. మొత్తం సమస్య కల్పిత వివాదంగా కనిపిస్తోంది, కొంతమంది వ్యక్తులు నలుగురు వ్యక్తులకు సంబంధించిన వివాదంపై గందరగోళాన్ని రేకెత్తించడానికి ప్రయత్నిస్తున్నారు" అని అన్నారు. కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేసి సెన్సేషన్ సృష్టిస్తున్నారని అన్నారు. నారా లోకేష్ "బ్లూ మీడియా" అని పేర్కొన్న కొన్ని మీడియా విభాగాలు అనవసరమైన సంచలనాన్ని సృష్టించేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న తన పాత్ర కారణంగా తనను అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా దుష్ప్రచారం జరుగుతుందని లోకేష్ సూచించారు. "మీడియా తప్పుదారి పట్టించే కథనాలను అందించడం కంటే నిజాన్ని చూపించడంపై దృష్టి పెట్టాలి," అని అన్నారు. అంతకుముందు కాలేజ్‌లో హిడెన్ కెమెరాలు ఉన్నాయన్న ప్రచారం నేపథ్యంలో విద్యార్థులు ఆందోళన చేశారు. గురువారం రాత్రి మొదలైన విద్యార్థుల ఆందోళన శుక్రవారం రాత్రి వరకు కొనసాగింది. అమ్మాయిల హాస్టల్ బాత్రూమ్‌లలో హిడెన్ కెమెరాలు ఏర్పాటు చేసి వీడియోలు రికార్డ్ చేస్తున్నారన్న ఆరోపణలు రావడంతో అలజడి రేగింది. విచారణ జరిపి నిందితులను శిక్షించాలంటూ విద్యార్థులంతా ధర్నా చేపట్టారు.

## తిరుమలలో నెల రోజుల్లో విశేషంగా..

మొదటి పేజీ తరువాయి

ఎనిమిది గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లల్లో ఉన్న వారికి శ్రీవారి సేవకులు మంచినీరు, పాలు, అల్పాహారాన్ని అందించారు. అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు తిరుమలలో నవహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా జరుగనున్నాయి. అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభమౌతాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి. 4వ తేదీన సాయంత్రం 5:45 నుంచి 6 గంటల వరకు వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజారోహణం చేస్తారు శ్రీవారి అర్చకులు. రాత్రి 9 గంటలకు శ్రీమలయప్ప స్వామివారిని పెద శేష వాహనంపై ఊరేగిస్తారు. 5న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీనికోసం ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి తిరుమలలో. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలకు వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీ అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. రోజూ లక్షమంది వరకు భక్తులు శ్రీవారిని దర్శించే అవకాశం ఉందని అంచనా వేస్తోన్నారు. కాగా- సెప్టెంబర్ నెలలో తిరుమలలో నిర్వహించే పర్వదినాలు, విశేష ఉత్సవాల జాబితాను టీటీడీ అధికారులు విడుదల చేశారు. ప్రతి నెలలో శ్రీవారికి నివేదించే కార్యక్రమాలు, పండగలు, వివిధ విశేష ఉత్సవాలకు సంబంధించిన జాబితాను సంబంధిత నెల ప్రారంభానికి ముందే విడుదల చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నారు అధికారులు. ఇందులో భాగంగా సెప్టెంబర్‌లో నిర్వహించే పండగల జాబితాను విడుదల చేశారు. 5వ తేదీన బలరామ జయంతి నిర్వహిస్తారు.అదే రోజున వరాహ జయంతి వేడుకలను చేపడతారు. 7వ తేదీన వినాయక చవితి సందర్భంగా శ్రీవారి ఆలయంలో ప్రత్యేక వేడుకలను జరుపుతారు. సెప్టెంబరు 17వ తేదీన అనంత పద్మనాభ వ్రతం, 18వ తేదీన పౌర్ణమి గరుడసేవ, 28న సర్వ ఏకాదశిని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఖమ్మంలో వరద బీభత్సం



ఖమ్మం: భారీ వర్షాలు తెలంగాణను అతలాకుతలం చేస్తున్నాయి. కుండపోత వర్షాల కారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలు నీటమునిగాయి. ఖమ్మం నగరంలో వరద బీభత్సం సృష్టిస్తోంది. పలు కాలనీలు జలాశయాలుగా మారాయి. ఎన్నో ఇళ్లు నీట మునిగాయి. ఖమ్మంలోని రాజీవ్ గృహకల్ప కాలనీ, వెంకటేశ్వర నగర్, గణేశ్ నగర్ తదితర ప్రాంతాలను మున్నేరు వరద ముంచెత్తింది. వరద నీరు చుట్టుముట్టిన ఇళ్ల నుంచి తమను కాపాడాలంటూ బాధితులు ఆర్తనాదాలు చేస్తున్నారు. ఇంటిపైకి ఎక్కి సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

# గ్రామ స్వరాజ్యానికి పవనన్న బాటలు

## కొండిశెట్టి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



నార్పల సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : సత్యసాయి ఆశ్రమంలో చిన్నారులతో కేక్ కటింగ్, అన్నదాన సేవ ప్రజా సేవ చేయడంలో తమకు పవనన్నే స్ఫూర్తిదా యకమని శింగనమల నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నార్పల మండల కేంద్రంలోని సత్యసాయి అనాధ ఆశ్రమంలో చిన్నారులతో కేక్ కట్ చేయించి అన్నదాన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండిశెట్టి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడంలో తమ నాయకుడు పవన్ కళ్యాణే స్ఫూర్తిదాయకమని అన్నారు. అందుకనే ఆయన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో కుంటుపడిన రాష్ట్ర





అభివృద్ధిని కూటమి ప్రభుత్వం ద్వారా గాడిన పెట్టేందుకు ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రామిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కలవాయి విశ్వనాథ్ రెడ్డి, బియ్యం అంజి, చింతా రామకృష్ణ, బాబావలి, బాబా నజీర్, రేవంత్, బుడన్ ఖాన్, అమీర్ ఖాన్, గిరీష్, ఇమ్మన్యూల్, బ్రహ్మ, రాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నిర్మించినా నిరూపియోగంగా నూతన బ్రిడ్జి

## ప్రమాదపుటంచున పాత బ్రిడ్జిపై ప్రజల ప్రయాణం





రామడుగు, సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : రామడుగు మండల కేంద్రంలోని వాగుపై ఉన్న పాత బ్రిడ్జి శిధిలావస్థకు చేరడంతో పక్కనే మరో నూతన బ్రిడ్జిని నిర్మాణం చేసిన విషయం విధితమే. అయినప్పటికీ...కొన్ని అనివార్య కారణాలవల్ల నూతన బ్రిడ్జిని నాయకులు, అధికారులు ప్రజలకు నేటికీ అందుబాటులోకి తీసుకురాలేకపోయారు. అంతేకాకుండా అత్యవసర పరిస్థితుల్లో తూతూ మంత్రంగా పాత బ్రిడ్జి పైనే మట్టి పోయిస్తూ ప్రయాణం సాగించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాత బ్రిడ్జి పూర్తిగా ధ్వంసమై, పోయించిన మట్టి నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి బ్రిడ్జిపై ప్రజల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. కనీసం ఇప్పటికైనా స్థానిక నాయకులు,అధికారులు స్పందించి వెంటనే నూతన బ్రిడ్జిని ప్రారంబం చేసి ప్రజా రవాణాకు ఎలాంటి ఆటంకం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# భారీ వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

## -అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దు

## -అత్యవసర పరిస్థితుల్లో 87126 70766,

## -డైల్ 100 ని గాని సంప్రదించండి ఎస్సై జి అనుష





చొప్పదండి, సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : గత రెండు రోజుల నుండి కురుస్తున్నా భారీ వర్షాలు మరియు వరద నీరు ప్రవాహానికి సంబంధించిన విషయాలను గురించి ఎప్పటికప్పుడు తెల్సుకొని తగు చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై జి.అనుష తెలిపారు.ఆర్నకొండ నుంచి రాగంపేట వెళ్లే రహదారి పైన గల పంది వాగు ఉధృతంగా ప్రవహించడం వలన ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు దారికి అడ్డంగా బరిగేట్స్ పెట్టడం జరిగింది.అనంతరం ఎస్సై జి.అనుష మాట్లాడుతూ.... మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో గల వాగులు, కుంటలు, చెరువులలో వరద నీటి ప్రవాహం పైన స్థానిక నాయకులు,అధికారులు దృష్టి పెట్టాలని,రాబోయే రోజులలో మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు ఎవ్వరుకూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్నా వాగులను, కాలువలను, రోడ్డులను దాటకుండా సంయమనం పాటించాలని, పాతబడిన ఇండ్లలో ఎవ్వరుకూడా ఉండవద్దు, వర్షాకాలనికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని ప్రతిఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉన్నట్లు అయితే పోలీస్ అధికారులకు 87126 70766 గాని,డైల్ 100 కి ఇతర శాఖల అధికారులకు గాని తెలియజేయాలని ఎస్సై జి అనుష తెలిపారు.రెవెన్యూ సిబ్బంది ఆర్.ఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షంలో...విద్యుత్ సిబ్బంది సేవలు భేష్



రామడుగు, సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బతిన్న పోళ్లను,కరెంటు వైర్లను సరిచేస్తూ ఉద్యోగ నిర్వహణలో విద్యుత్ సిబ్బంది చురుకుగా పనిచేస్తున్నారు.భారీ వర్షాలు,ఈదురు గాలులతో వర్షపు నీటితో రోడ్లన్నీ జలమయమై ఉండగా ప్రజలు ఇళ్లల్లోనే అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.ఇదే తరుణంలో రామడుగు గ్రామంలో పోలు విరిగి విద్యుత్ అంతరాయం కలిగిందని సమాచారం తెలుసుకున్న రామడుగు లైన్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, లైన్మెన్ శ్రీనివాస్,మరియు ఏఈ కమలేశ్వర్ పర్యవేక్షణలో జాగ్రత్తలు పాటిస్తూ అసిస్టెంట్ లైన్మెన్ రంజిత్ చెరువులోకి వెళ్లి మరమ్మత్తులు నిర్వహించి సరఫరాను పునరుద్ధరించడం జరిగింది.ఇలాంటి కరెంట్ వారికి కుడా తమకంటూ ఒక కుటుంబం ఉంటుంది.వారు వారి కుటుంబాల బాగోగుల కంటే ప్రజా శ్రేయస్సు కొరకు, ఉద్యోగ నిర్వహణలో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా వచ్చి పని చేస్తున్న ఇలాంటి కరెంట్ అన్నలకు సెల్యూట్ కొట్టాల్సిందే అంటున్నారు స్థానికులు.

# రామచంద్రపురం లో పర్యటించిన ఎమ్మెల్యే,



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : రామచంద్రపురం పట్టణంలోని జ్యోతి నగర్ కాలనీలో భారీ వర్షంతో వచ్చిన వరదతో ఇంటి ప్రహరీ గోడ కొట్టుకపోవడాన్ని స్వయంగా పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు అన్నారు... జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఇప్పటికే అత్యవసర రక్షణ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసులను లేదా జిహెచ్ఎంసి అధికారులను సంప్రదించాలని కోరారు. రామచంద్రపురం పట్టణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకైతే ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు. హాజరైన స్థానిక నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలేష్, ప్రమోద్, బల్దియా డిసి సురేష్, అధికారులు పాల్గొన్నారు.



# రేపల్లెకు వరద వచ్చే ప్రమాదం

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళీ



రేపల్లె సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : బంగాళాఖాతంలో ఎప్పటి ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రం అతలాకుతలమైందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోమవారం కృష్ణ కరకట్టపై జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కరకట్న పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రదేశాల్లో కలకత్తా తెగే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు కరకట్ట తెగకుండా ఉండేందుకు సాయి శక్తుల పనిచేస్తున్నామన్నారు జెసిబి సహాయంతో టాక్టర్ల ను ఏర్పాటు చేసి కరకట్ట మెతకగా ఉన్న ప్రాంతంలో ఇసుక బస్తాలను సిద్ధం చేయమన్నారు ఆ ప్రాంతంలో కట్టపై ఇసుక బస్తాలు వేసి మట్టినితో కట్టంతా నింపుతున్నామన్నారు ఎటువంటి ఇబ్బందులు అయినా ఎదుర్కొనేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉందని ఆయన తెలిపారు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ యంత్రాంగం అంతా కరకట్టపై ఉన్నారని ఆయన తెలిపారు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు విధులు సక్రంగా నిర్వహిస్తున్నారు అని తెలిపారు ఓలేరు, పెదపులివర్రు ప్రాంతాల్లో కరకట్ట తెగే పరిస్థితి ఉన్న కారణంగా రేపల్లె ప్రాంత ప్రజలు రేపల్లె పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు మీరి వెంట బాపట్ల ఆర్డిఓ రవీంద్ర స్థానిక తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు ఎంపీడీవో శివ పార్వతి ఈ ఓపిఆర్డి మల్లికార్జునరావు ప్రభుత్వ అధికారులు అన అధికారులు పాల్గొన్నారు



# సింగరేణి,ఎస్ అండ్ పిసి జూనియర్

# ఇన్స్పెక్టర్ యాట ఓదెలకు, కు ఘన సన్మానం...



రామగుండం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : సింగరేణి ఆర్ జీ,వన్ లో ఎస్ అండ్ పిసి జమీదారుగా విధులు నిర్వహించి సింగరేణి ఎస్ అండ్ పిసి జూనియర్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాట ఓదెలను సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో... సోమవారం గోదావరిఖని పట్టణంలోని ఒక ప్రవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా సన్మానించారు.

### సింగరేణి, ఆర్జీవన్, ఎస్ అండ్ పిసి

జమేదర్ గా అపార అనుభవం కలిగిన యాట ఓదెలు సింగరేణిలో ప్రతిష్టత్మకమైన ఎస్ అండ్ పిసి జూనియర్ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పొందడం పట్ల సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆయనను పూలమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. జూనియర్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన యాట ఓదెలకు, స్వీట్స్ తినిపించి సంబరాలు చేసుకున్నారు. సింగరేణి కాలరీస్ ఎస్సీ ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, ఆర్జీ వన్ ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ ఫిట్ కార్యదర్శి వొడ్డేపల్లి తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆరపెల్లి రాంచందర్ ఆర్జీ వన్ ఉపాధ్యక్షులు జనగాం నర్సయ్య , ఆర్ జి వన్ కార్యదర్శి ఆకునూరి రాజశేఖర్ , జమేదర్ సంకె రాజేష్ సభ్యులు బోయిన స్వామి, ఎనగందుల స్వామి, గుంటి శ్రీకాంత్, పోశెట్టి, రొడ్డ సంపత్ ఎన్. శ్రీనివాస్, ఈ,.అర్జున్, నీలం రమేశ్,టి రాజేష్, కనకరాజు జాడి దేవాగి, టి. శంకరయ్య , జె, ప్రసాద్ కుమార్, కే సంపత్, నక్క.సంజీవ్, బి.వేణుగోపాల్, టి. శరవంద్, ఆర్. సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ మెడికల్ క్యాంపు

# 82 మందికి వైద్య చికిత్సలు



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బడధనాంపల్లి సచివాలయం అమ్మిరేకులు, కిమ్మలగెడ్డ,కొత్త వీధి గ్రామాల్లో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సుష్మా ఆదేశాల మేరకు ఫ్యామిలీ డాక్టర్ హెల్త్ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ మెడికల్ క్యాంపులో బీపీ షుగర్ తోపాటు జనరల్ వ్యాధిగ్రస్తులైన 82 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వటం జరిగింది బెడ్ రెస్ట్ పేషెంట్స్ బాలింతలు,గర్భిణీ స్త్రీలకు,చిన్న పిల్లలకు వైద్య చికిత్సలు అందజేశారు ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు సిబ్బంది మాట్లాడుతూ భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు రాత్రి నిద్రించే సమయంలో దోమ తెరలు తప్పనిసరిగా వాడాలని తెలిపారు ఈకార్యక్రమంలో సి హెచ్ ఓ సంపత్,హెచ్ వి రమాబాయ్,ఎం పి హెచ్ ఎ నాని బాబు,ఎఎన్ఎం బాలమ్మ, డిఇఓ శ్రీనివాస్ పైలెట్ శివ కనకరాజు,ఆశాలు సత్యవతి,సీతాదేవి తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజనం కార్మికులకు ఉద్యోగ భద్రత

# కల్పించి,కనీస వేతనం రూ.26వేలు ఇవ్వలీ...

## -సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి....

## -ఏఐటీయూసీ పెద్దపెల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ డిమాండ్....



రామగుండం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,కనీస వేతనం రూ.26000/- ఇవ్వాలని , ఈ.ఎస్.ఐ,పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 9,10 తేదీలలో జరిగే టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒక పక్క బిల్లులు సకాలంలో అందక కార్మికులు అప్పులు చేసి పథకాన్ని నిర్వహిస్తూ అనేక ఆర్థిక, మానసిక క్షోభకు గురౌతున్నారు.కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పథకం సక్రమంగా నడవలేక పోవడానికి ప్రభుత్వమే కారణమని , రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు, పౌష్టికాహారంతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల ఈ ప్రభుత్వము మంచి ఆలోచనతో గతములో ఇచ్చిన హామీల మేరకు, కార్మికులకు వేతనాలు పెంచాలని అదే విదంగా పౌష్టికాహారంతో పాటు నిత్యవసర వస్తువులు, గ్యాసును సరఫరా చేయాలాని కార్మికులకు సామాజిక ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, డ్రెస్ కోడ్ తో పాటు కార్మికులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ప్రభుత్వమే ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలనీ ఆయొక్క డిమండ్స్... 1) ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి.2) ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.3) వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలి.4) కార్మికులకు పి.యఫ్, ఇ.యస్.ఐ. సామాజిక ప్రమాద భీమ పథకం కల్పించాలి. 5) నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా ఒక విద్యార్థికి 25 రూపాయలు స్లాబ్ రెట్ ఇవ్వాలి.6) నిత్యవసర వస్తువులు, గ్యాస్, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలి.7) మధ్యాహ్న భోజనపథకం కార్మికులకు డ్రెస్ కోడ్ ఇవ్వాలి.8) 9, 10వ. తరగతి విద్యార్థులను లెక్కలోనికి తీసుకొని, కార్మికులకు వేతనాలు ఇవ్వాలి.9) కార్మికులకు ఐదవ తేదీ లోపు తప్పనిసరిగా బిల్లులు చెల్లించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తోడేటి లావణ్య, కొమరమ్మ రజిత, స్రవంతి, మండల ప్రెసిడెంట్, కార్యదర్శి మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ పాల్గొన్నారు.

# అక్రమసంబంధం అంటగడుతుందని

# నెపంతో అత్తను చంపిన కోడలు

## రాజవొమ్మంగి పోలీసు స్టేషన్లో మృతురాలి అన్న ఫిర్యాదు

రాజవొమ్మంగి సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామానికి చెందిన మహిళ స్వయానా అత్త అయిన ఈక లక్ష్మీ(55)ను ఆమె కోడలు జ్యోతి కర్రతో కొట్టి చంపిన ఘటన చోటు చేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి అత్తైన ఈక లక్ష్మీ తన కోడలు జ్యోతికి అక్రమసంబంధం అంటగడుతుందని,ప్రతి చిన్న విషయానికి గొడవ పడుతుందని,పెన్షన్ డబ్బులు ఇవ్వవటం లేదని కోడలు జ్యోతి కర్రతో కొట్టి చంపినట్లు తెలుస్తోంది మృతురాలి అన్నయ్య ఫిర్యాదు మేరకు రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వెంకయ్య మీడియాకు వెల్లడించారు

# రాజవొమ్మంగి మండలంలో ఘనంగా ఉప

# ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## భారీ సంఖ్యలో పాల్గొన్న జనసైనికులు




రాజవొమ్మంగి, సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజవొమ్మంగి మండలం జనసేన పార్టీ కన్వీనర్ బొదిరెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన దూసరపాము గ్రామంలో స్థానిక ఎంపిపి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది దూసరపాము నుంచి రాజవొమ్మంగి వరకు కూటమి నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రోగులకు పండ్లు రొట్టె బిస్కెట్లు పంపిణీ చేశారు సాయంత్రం కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు ఈకార్యక్రమంలో భాగంగా త్రిమూర్తులు మాట్లాడుతూ తొలుత పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు పర్యావరణ పరిరక్షణ ఆయన ఆశయమని అందులో భాగంగానే మొక్కలు నాటామని అన్నారు ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు ఈకార్యక్రమంలో జన సైనికులతో పాటు,కూటమి నాయకులు మండల తెదేపా కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు,మండల బిజెపి పార్టీ కన్వీనర్ తాము సూరిబాబు,జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట సత్య అప్పారావు,నల్లా సత్తిబాబు,లోకేష్,జెట్టి మధు శేఖర్,చీడిపల్లి అప్పారావు,చెక్కా లోవరాజు,తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# నిర్విరామంగా కురుస్తున్న వర్షాలతో

# పాటు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేత.....

## ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్న నగర పాలక సంస్థ....



రామగుండం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : నిర్విరామంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడంతో గోదావరి నది లో వస్తున్న వరద నీటితో తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా రామగుండం నగర పాలక సంస్థ అన్ని చర్యలు తీసు కుంటున్నది. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో 24 గంటలు పని చేసే కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. వాహనాలు, పనిముట్లతో సహా సిబ్బంది అందుబాటులో ఉండి సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టడానికి డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలు 24 గంటలు అందుబాటులో ఉంచడం జరుగుతున్నది. అన్ని విభాగాల సిబ్బందికి సెలవులు రద్దు చేయడం జరిగింది. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి, వీలయినంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కోరుతున్నాము అని తెలిపారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో మైకుల ద్వారా అనౌన్సమెంట్ చేయడం జరుగుతున్నది. ప్రజలు సహకరించాలని కోరారు. సహాయం కావాల్సిన వారు నగర పాలక సంస్థ హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 9603666444, లేదా టోల్ ఫ్రీ నెం.1800 425 7062 కు సంప్రదించాలని,నగర మేయర్ బంగి అనిల్ కుమార్, నగర పాలక సంస్థ కమీషనర్ తెలిపారు.

# ధరల పెరుగుదలకు సిపిఐ నిరసన



నార్పల సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ :నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా సిపిఐ నాయకులు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం నిరసన చేపట్టారు. అనంతరం మండల తాసిల్దార్ అరుణ కుమారి కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా సిపిఐ చేపట్టిన దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా 14 రకాల నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాని పదవి చేపట్టిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని కాకముందు నరేంద్ర మోడీ నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రిస్తానని దేశ ప్రజలకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు అవస్థలు పడుతున్నారని, మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారని, మోడీకి నచ్చజెప్పి నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించేలా ఒప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర, సిపిఐ సీనియర్ నాయకులు సుధాకర్, నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్ద పెద్దయ్య, నారాయణప్ప, ఏపీ రైతు సంఘం నాయకులు లలితమ్మ, సిపిఐ నాయకులు షఫీ, గఫూర్, అల్తాఫ్, రాజు, హసీనా, పెద్దక్క, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.




# పంట పొలాలను పరిశీలించిన వైసిపి బృందం.



పొన్నూరు సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : వర్షాలు కురిసిన నేపథ్యంలో పంట పొలాలు అన్నీ కూడా నీటిమట్టమై ఒక కాలువల్లాగా ప్రవహించి పంట పొలాలన్నీ కూడా నీట మునిగిన సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నూరు ప్రాంతంలోని జి బి సి రోడ్డు రోడ్డులో గల పంట పొలాలను పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పార్టీ నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు.రైతులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పంటల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 20 వేలు చొప్పున నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# జనసేన నాయకుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



నార్పల సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 56వ జన్మ దినోత్సవం సందర్భంగా నార్పల మండల జనసేన నాయకుల మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఉద్దిబావి చెను కాలనీలో డ్రైనేజీలు శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లి, ఆయిల్ బాల్స్, ఆయిల్ స్ప్రే చేశారు. అనంతరం బేల్దారి కాలనీలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను, ముళ్ళ పొదలను తొలగించి రోడ్డును శుభ్రం చేసి ప్రజలకు సౌకర్యం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జనసేన నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తుపాకుల భాస్కర్, రహంతుల్లా, పొన్నతోట రామయ్య, అశ్వర్థ రెడ్డి, వినోద్ లోకేష్, నారాయణస్వామి, నాగరాజు, సుభహాన్, సోమనాథ్, లోకేష్, గిరీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# లింగాపూర్ గ్రామాన్ని దత్తత తీసు కొని అభివృద్ధి చేయండి....

## సింగరేణి ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్ ని కోరిన సామాజిక కార్యకర్త నిమ్మరాజుల రవి....



రామగుండం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ :లింగాపూర్ గ్రామ రైతులు చేసిన త్యాగ ఫలితమే మేడిపల్లి ఓపెన్ కాస్ట్ కు కారణమని, సారవంతమైన 980 ఎకరాల సారవంతమైన వ్యవసాయ భూమిని వారు దారాదత్తం చేశారని దానివల్ల సింగరేణి సంస్థ వేలకోట్ల ఉత్పత్తిని సాధించి లాభాలు గడించిందని, కానీ దానికి కారణమైన లింగాపూర్ గ్రామాన్ని మర్చిపోయారని గత కొన్ని ఏళ్లుగా ఎస్ కాలనీ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ,వెంటనే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పించాలని అలాగే కనీస సౌకర్యాలు సదుపాయాలు కల్పించకుండా కాలం గడిపి నేడు ఓ సి ఫోర్ మూతపడిందని, ఇప్పటికైనా ప్రభావిత గ్రామమైన లింగాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి పరచాలని పలు అభివృద్ధి పనులు సూచిస్తూ, జిఎం లలిత్ కుమార్ కి సామాజిక కార్యకర్త నిమ్మరజల రవి వినతిపత్రం అందజేశారు. దానికి జిఎం సానుకూలంగా స్పందించారని వారన్నారు.

# వైఎస్సార్..ప్రజల మదిలో చెరగని ముద్ర

## అనంతపురం వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : సింగనమల సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ప్రజల మదిలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్రగా వేసారని అనంతపురం వైస్సార్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి, శింగనమల నియోజకవర్గ నేత ఎం.వీరాంజనేయులు అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా శింగనమల మండల కేంద్రంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి ఆలూరు సాంబశివారెడ్డి, యం.వీరాంజనేయులు పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వర్ధంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన చనిపోయి 15 సంవత్సరాలు అవుతున్నా ఫీజు రియింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంట్ ఇలా చెప్పుకుంటూ పోతే పేదల ప అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలు చేసి వారి గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. తండ్రి బాటలోనే నడుస్తూ గత ఐదు సంవత్సరాలలో రెండు అడుగులు ముందుకు వేస్తూ సంక్షేమ పథకాల విషయంలో కావచ్చు, ఫీజు రీయంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలలో విప్లవాత్మక మార్పులకు వైయస్సార్ సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. సూపర్ సిక్స్ పథకాల హామీతో టిడిపి అధికారంలోకి వచ్చి కొన్ని నెలలవుతున్నా వాటిని నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. అమలు కాని హామీలతో టీడీపీ పాలన సాగుతోందన్నారు. 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు అమలు కాని హామీలు ఇచ్చి సూపర్ సిక్స్ పథకాలు చూస్తుంటే భయమేస్తుంది అని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. హామీలు ఇచ్చే ముందు తెలీదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోవడానికి అమలు కాని హామీలు ఇచ్చారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని ఐదు సంవత్సరాలలో నెరవేర్చారన్నారు. ప్రజల గుండెల్లో ఇప్పటికీ దివంగత నేత రాజశేఖర్ రెడ్డిని మరియు ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డిని పెట్టుకుంటున్నారు అంటే వారు చేసిన మేలు అనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్..ప్రజల మదిలో చెరగని ముద్ర

## అనంతపురం వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి



నార్పల సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : సింగనమల సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ప్రజల మదిలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్రగా వేసారని అనంతపురం వైస్సార్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి, శింగనమల నియోజకవర్గ నేత ఎం.వీరాంజనేయులు అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా శింగనమల మండల కేంద్రంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి ఆలూరు సాంబశివారెడ్డి, యం.వీరాంజనేయులు పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వర్ధంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన చనిపోయి 15 సంవత్సరాలు అవుతున్నా ఫీజు



రియింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంట్ ఇలా చెప్పుకుంటూ పోతే పేదల ప అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలు చేసి వారి గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. తండ్రి బాటలోనే నడుస్తూ గత ఐదు సంవత్సరాలలో రెండు అడుగులు ముందుకు వేస్తూ సంక్షేమ పథకాల విషయంలో కావచ్చు, ఫీజు రీయంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలలో విప్లవాత్మక మార్పులకు వైయస్సార్ సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. సూపర్ సిక్స్ పథకాల హామీతో టిడిపి అధికారంలోకి వచ్చి కొన్ని నెలలవుతున్నా వాటిని నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. అమలు కాని హామీలతో టీడీపీ పాలన సాగుతోందన్నారు. 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు అమలు కాని హామీలు ఇచ్చి సూపర్ సిక్స్ పథకాలు చూస్తుంటే భయమేస్తుంది అని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. హామీలు ఇచ్చే ముందు తెలీదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోవడానికి అమలు కాని హామీలు ఇచ్చారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని ఐదు సంవత్సరాలలో నెరవేర్చారన్నారు. ప్రజల గుండెల్లో ఇప్పటికీ దివంగత నేత రాజశేఖర్ రెడ్డిని మరియు ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డిని పెట్టుకుంటున్నారు అంటే వారు చేసిన మేలు అనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరుల పటిష్టతను పర్యవేక్షించాలి...

## -నీటి వనరుల పటిష్టతను పర్యవేక్షించాలి...

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష...



రామగుండం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : జిల్లాలో వరదల నేపథ్యంలో చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులలో నీటి నిర్వహణ నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ లో వరదలు, నీటి వనరుల నిర్వహణపై అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యాంప్రసాద్ లాల్ లతో కలిసి, సంబంధిత అధికారులతో సమీక్షించి సూచనలు చేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి బి. గంగయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలకు సిసి రోడ్డు వేయాలి



నార్పల సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బిసి గురుకుల పాఠశాలకు సిసి రోడ్డు వేయాలని పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ పోతుల రవికుమార్ ఎంపీడీవో దివాకర్ కు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ పోతుల రవికుమార్ మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలో 360 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి పాఠశాల భవనాన్ని నిర్మించారని, సరైన రహదారి నిర్మించకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. రహదారి సక్రమంగా లేకపోవడం వల్ల విద్యార్థులు రాకపోకలకు, నిత్యవసర వస్తువుల సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇక్కడి పరిస్థితులు పరిశీలించి సిసి రోడ్డు నిర్మాణం చేయడానికి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఎంపీడీవో దివాకర్ సానుకూలంగా స్పందించారు.

# ఓపెన్ కాస్టులకు అనుబంధంగా ఉన్న ఓబీ కంపెనీలలో 80% స్థానిక, ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని హైకోర్టును ఆశ్రయించిన మద్దెల దినేష్...

## సింగరేణి యాజమాన్యం పై మరియు ఒబి కంపనిల పై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు....




రామగుండం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : సింగరేణిలో ఓపెన్ కాస్టకు అనుబంధంగా నడుస్తున్న ప్రైవేటు ఓబి కంపెనీలలో 80% స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని "ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ" ఆధ్వర్యంలో నిరుద్యోగుల కోరకు మొదటి నుండి పోరాడుతున్నామని, దానికి సంబంధించి నాటి డైరెక్టర్ పా, ప్రస్తుత సింగరేణి సింఎండి ఎన్. బలరాం దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన బలరాం వెంటనే తేది 18-డిసెంబర్-2023 నాడు సర్క్యూలరు జారి చేయడం జరిగింది. స్థానిక నిరుద్యోగులకు 80% నిరుద్యోగులకు ప్రభావిత ప్రాంతాల ప్రజెక్ట్ డిస్ప్లేస్డ్ ఫ్యామిలీస్, ప్రాజెక్టు ఎఫెక్టెడ్ ఫ్యామిలీస్ నిరుద్యోగులకు సింగరేణిలోని ఓపెన్ కాస్ట్ లకు అనుబంధంగా ఉన్న ప్రైవేట్ ఓబీ కంపెనీలలో 80% ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పిన స్థానిక సింగరేణి అధికారులు, ఓబీ కంపెనీల యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తూ కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తు నిర్లక్ష్య ధోరణిని సవాలు చేస్తూ" ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ" అధ్యక్షులు మద్దెల దినేష్ హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ.



రామగుండం రీజియన్ పరిధిలోని ఓపెన్ కాస్టులకు అనుబంధంగా ఉన్న ఓబీ కంపెనీలలో 80% స్థానిక, ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాల్సింది పోయి ఇతర రాష్ట్రాల నుండి 80% స్థానికేతరులును తీసుకొని స్థానికులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం మరియు ఓబీ కంపెనీల యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తున్నయాన్నారు. హైకోర్టు సినియర్ అడ్వకేట్ ఏ. రవీందర్ రెడ్డి గారు, మరియు అడ్వకేట్ సవన్ చక్రవర్తి లు దిని పై సోమవారం రోజున ఉదయం హై కోర్టులో వాదనలు వినిపించగా, సింగరేణి యాజమాన్యం, ఓబీ కంపెనీల పై గౌరవ హై కోర్టు జస్టిస్ పుల్ల కార్తీక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి 8 వారల లోపు సింగరేణికి అనుబంధంగా ఉన్న అన్ని ఓబీ కంపెనీలలో 80% స్థానిక, ప్రభావిత ప్రాంతాలలోని నిరుద్యోగులను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, సింగరేణికి యాజమాన్యానికి హై కోర్టు ఆదేశాలు జారి చేసిందని మద్దెల దినేష్ తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి అధికారుల తీరు మారాలని, ఓబీ కంపెనీలకు వంతపడటం మనుకోవాలని, ఓబీ కంపెనీల యాజమాన్యాలు నియంత పొకట మానుకోవాలని దినేష్ హెచ్చరించరించారు.

# చేబ్రోలు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల..



పొన్నూరు సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : వరదకు గురై నీటమునిగిన చేబ్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని గొల్లపాలెం ఏరియాలోని పొలాలను ,పాతరెడ్డిపాలెం పాత పల్లె లో నీట మునిగిన ఇళ్లను నారాకోడూరు హైస్కూల్ వద్ద గల నీట మునిగిన ఇళ్లను సోమవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. పాతరెడ్డి పాలెం గ్రామంలో గల కాలువకట్ట తెగి నీరు ఇళ్లలోకి చేరిన 16 కుటుంబాలకు చేయూత అందించిన ప్రెసిడెన్సీ స్కూల్ అధినేత వాసిరెడ్డి బన్ బాబు సహకారంతో 3 ఇళ్లు నీట మునిగి గోడలు కూలిన కుటుంబాలకు రూ.5 వేలు,16 కుటుంబాలకు 25 కేజీల బియ్యం బస్తాలను శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకట రామరాజు , తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారాయణ,చేబ్రోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు చందు శ్రీరాములు మాజీ ఎంపీపీ, ఖాదర్ భాషా , చేబ్రోలు మండల నాయకులు , కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు...




చాట్రాయి. సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలో చాట్రాయి మండలం చాట్రాయిలో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల .పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని చాట్రాయి గ్రామ సచివాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం ,బిజెపి పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి మందపాటి . బసవా రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు బొట్టు. లక్ష్మణరావు, జనసేన పార్టీ మండల నాయకుడు తుమ్మల .జగన్ కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు అభిమానులకు పంచడం జరిగింది. ఈ సందర్భంగా బసవా రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 21 సీట్లలో తమ అభ్యర్థులను గెలిపించుకొని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పదవిని చేపట్టి తన సత్తా చాటారని అన్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులు బాబులకే బాబు పవన్ కళ్యాణ్ బాబు అంటూ జనసేన పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు .అనంతరం టపాసులు కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ,బిజెపి, జనసేనపార్టీ నాయకులు,కార్యకర్తలు ,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదవులను అనుభవించి విమర్శిస్తే ఖబర్దార్..

## మాజీ కౌన్సిలర్ విజయబాబు.



పొన్నూరు సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : పొన్నూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు అని చెప్పుకునే కొల్లేరు శ్రీనివాసరావు వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని మాజీ కౌన్సిలర్ వైఎస్ఆర్సిపి నాయకులు ముక్కాల విజయబాబు విమర్శించారు. ఎప్పుడైనా పొన్నూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పనిచేసేవా మీరు ఎవరో కూడా ఇంతవరకు తెలియదని ఆయన దుయ్యబట్టారు .కానీ మీ స్థాయి ఏంటి మీరు జగన్మోహన్ రెడ్డి విమర్శించే స్థాయి నీకు ఉందా అనేది మీరు ఆత్మ పరిశీలన చేసుకో మనీ హెచ్చరించారు. ఎంతోమంది పొన్నూరు నియోజవర్గంలో పార్టీ కోసం కష్టపడినటువంటి బీసీ సామాజి వర్గానికి సంబంధించినటువంటి నాయకులు ఎంతో మంది ఉన్నప్పటికీ మీ లాబీయింగ్ ద్వారా స్నేహితులు అని చెప్పుకొని మీరు పదవి తెచ్చుకుని పార్టీని విమర్శిస్తారా... ఖబర్దార్ అన్నారు. నిజంగా ఇది ఎంతవరకు సబబు ఒకసారి మీరు గుర్తు తెచ్చుకోవాలని హెచ్చరించారు.బీసీ అని చెప్పుకునే మిమ్మల్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా మీ కుటుంబ సభ్యులకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా , గవర్నమెంట్ హాస్పిటల్ కమిటీ మెంబర్ గా మిమ్మల్ని నియమిస్తే మీరు పార్టీకి ఏం చేశారని విజయబాబు నిలదీశారు. ఇప్పుడైనా బీసీలకు మీరేమన్నా మీటింగ్లు పెట్టి గాని బీసీలను దగ్గర చేసుకోవడం కానీ బీసీలకి పార్టీ యొక్క విధివిధానాలను ఎప్పుడైనా ప్రజల్లోకి వెళ్లి చెప్పారా అని నిలదీశారు. జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత మీకు లేదని హెచ్చరించారు. పార్టీ అధికారం ఉన్నప్పుడు పనిచేయడం కాదు పార్టీ అధికారంలో లేనప్పుడు మీకున్న పదవులు అనుభవించి అధికారం కోల్పోయిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బీసీ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులు అందరిని కూడా మీరు అవమానించే విధంగా ఈ విధంగా వ్యవహరించడం అనేది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పార్టీ ఎవరికీ ఇవ్వనటువంటి సముచిత స్థానం మీకు ఇచ్చిందంటే మీరు పొన్నూరు నియోజకవర్గంలో ఎవరో తెలియకపోయినా కూడా అందరూ ఏ ఏకాభిప్రాయంతో నిన్ను నియమిస్తే ఈరోజు పార్టీని తిడతారా ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. మీరు పార్టీ విడాలనుకుంటే మీ గుండెల మీద చేయి వేసుకొని సాక్షం అడుగు నిజంగా మీకు పార్టీ ద్రోహం చేసిందో మేలు చేసిందో ఒకసారి ఆలోచించుకో మనీ విజయ్ బాబు పత్రిక ముందు తెలిపారు. పార్టీకి ద్రోహులుగా మిగిలిపోతారని ఆయన పేర్కొన్నారు. మేము 25 సంవత్సరాల నుంచి పార్టీ కోసం కష్టపడుతూ అధికారంలో ఉన్న లేకపోయినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని పార్టీ కోసం మేం పని చేశాం మీలాంటి వాళ్ళు వస్తారు పోతారు కానీ కొంతమంది స్వార్థపరులు మీలాంటి వాళ్ళని అడ్డం పెట్టుకొని పదవులు ఇచ్చి పదవులు అనుభవించిన తర్వాత పార్టీని విమర్శించడం అనేది నిజంగా దురదృష్టకరమన్నారు.మీరు పార్టీ మారాలనుకుంటే నిర్భయంగా వెళ్ళండి .మీరు ఎవరు కూడా లేఖ రాసిన అవసరం లేదు. ఎందుకంటే మీరు ఎప్పుడు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జండా మోసిన వ్యక్తి కాదు పార్టీ కోసం పని చేసిన వాళ్ళు కూడా కాదు అంతేగాని ఏదో మీరు సీనియర్ నాయకుల్లాగా రాజీనామా చేస్తున్నావ్ అని చెప్పి లెటర్ రాయడం ద్వారా జగన్మోహన్ రెడ్డి నీ గౌరవం లేకుండా మాట్లాడటం మీలాంటి వాళ్ళు పార్టీ లో ఉన్న ఒకటే లేకపోయినా ఒకటే అని ఆయన పేర్కొన్నారు .దయచేసి ఇలాంటి వాళ్ళు ఎవరన్నా ఉంటే వాళ్ళందరూ కూడా పార్టీని వీడిపోతే మంచిదని హెచ్చరించారు.

# మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి ...




చాట్రాయి. సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలంలోని చనుబండలో కురమ సెంటర్ నందు వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ .కంచర్ల. భాస్కరరావు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని సోమవారంఘనంగా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహమునకు పూలమాలలు వేసి రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించారు. అనంత రం కార్యకర్తలకు స్వీట్స్ పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో కురమ అధ్యక్షులు కంచు. శ్రీనివాసరావు, బన్నె .రాంబాబు ,కడగంచు .సత్యం , బన్నే. పిచ్చయ్య ,రాజశేఖర్ రెడ్డి యూత్ సభ్యులు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆ మహానేతకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.

# విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెలు మృతి



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపహాడు గ్రామానికి చెందిన రైతు నరిగే కుమారస్వామి చెందిన రెండు పాడి గేదెలు గురువారం గ్రామ శివారులో మేత మేస్తూ, తెగిపడి ఉన్న విద్యుత్ తీగలు తాకి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ రెండు గేదెల విలువ రూ.1.20లక్షలు ఉంటుందని రైతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# మరపురాని మహానేత వైఎస్సార్



నార్పల సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా స్థానిక వైకాపా సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శివకళాజ్యోతి ప్రాంగణంలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్రం లోని పేద ప్రజలకు వైయస్సార్ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీరాములు, బయన్న, వేదాంతం మోహన్, దంతాని లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## బ్యాండ్ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



హసన్ పర్తి, మండలం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : బ్యాండ్ వాయిద్య కళాకారులు సరైన ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో తమకు ప్రాధాన్యం ఇచ్చి ఆదుకోవాలని బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు జునుగరి దుర్గయ్య, మండల అధ్యక్షుడు సుధాకర్ డిమాండ్ చేశారు. బ్యాండ్ వాయిద్య కళాకారుల మండల కమిటీని ఆదివారం హసన్ పర్తిలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షుడిగా జునుగరి దుర్గయ్య, మండల కమిటీ అధ్యక్షుడిగా ఎస్టీ సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఆర్.సదానందం, సభ్యులుగా ఈ.కట్టయ్య, చంద్రమొగిలి, ఐలయ్య, కుమారస్వామి, తదితరులు ఎన్నికయ్యారు. ప్రభుత్వం బ్యాండ్ వాయిద్య కళాకారులను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## జనహృదయనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



రేపల్లె సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : జనహృదయనేత ఉమ్మడి తెలుగు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందినప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నారని పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు సోమవారం స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు తులత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులను నిర్మించి ప్రజల మనలను పొందిన లక్షలాది ఎకరాలకు నీరు అందించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు ఏ పేదవాడు అనారోగ్యంతో ఇబ్బంది పడకూడదని తలపుతో ప్రతి ఒక్కరికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎందరికో ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేయించిన ఘనత రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ పేదవాడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యను అభ్యసించకుండా ఉండకూడదని తలపుతో ఫీజు రీయింబర్స్మెంట్ పెట్టి ఎందరినో డాక్టర్లు గాను ఇంజనీర్లు గాను చేశారన్నారు అటువంటి మహనీయుడు 15 సంవత్సరాలు క్రితం అకాల



మృతి చెందటం చాలా బాధాకరమని ప్రజలు జీవితాంతం వైఎస్ రాజశేఖర్ రెడ్డిని గుర్తుపెట్టుకుంటారని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ చిమట బాలాజీ పెద్దపల్లి జాన్ హానుక్ దాతపూడి కోటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ రావు ప్రభాకర్ రావు కృష్ణారెడ్డి అద్దేపల్లి వెంకటస్వామి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భీమారంలో వైయస్సార్ 15వ వర్ధంతి వేడుకలు



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా 55వ డివిజన్ భీమారం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమారం గ్రామ మాజీ సర్పంచ్ బూర సారంగపాణి గౌడ్ అధ్యక్షతన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు ముచ్చ వెంకటస్వామి డి ఆర్ డి ఏ మాజీ డైరెక్టర్ గజాల గోవర్ధన్ లు హాజరై డాక్టర్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 55వ డివిజన్ జనరల్ సెక్రటరీ సంఘాల పరమేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంఘాల చిట్టిబాబు,వీనస్ జాన్సన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## దద్దాల ఆధ్వర్యంలో వైయస్ఆర్ కు ఘననివాళి

-2029 లో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయం

– భారీ సంఖ్యలో పాల్గొన్న వైసిపి శ్రేణులు

-1500 మందికి అన్నదానం,500 పేద మహిళలకు చీరల పంపిణీ



కనిగిరి సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని సోమవారం కనిగిరిపట్టణంలో వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక చెక్ పోస్టు వద్ద గల వైయస్సార్ విగ్రహానికి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు అందించారని అన్నారు.అలానే వారి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వాటిని కొనసాగింపుగా మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని తెలిపారు.నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిందని విమర్శించారు.జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను రెట్టింపుగా ఇస్తామని ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఎద్దేవాచేశారు.2029 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు మాణిక్యాలరావు,పి డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసిలు గుంటక తిరుపత రెడ్డి,చప్పిడి సుబ్బయ్య,, మడతల కస్తూరి రెడ్డి,లక్ష్మీకాంతం, ఓకే రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ లు సరితా రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు,ఎస్టీ సెల్ కనిగిరి నియోజకవర్గ నాయకుల

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : హసన్ పర్తి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ సూపర్ డెంట్ కు వినతి పత్రము ఇవ్వడం జరిగింది రైతులకు రుణమాఫీ చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు పుల్ల అశోక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు హాజరై రైతులకు రుణమాఫీ విడతలవారీగా రుణమాఫీ చేయడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు అని ఆయన అన్నారు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు ఇప్పటివరకు 40 శాతం మందికి రుణమాఫీ మాత్రమే జరిగిందని ఆయన అన్నారు ఏ బ్యాంకు పరిధిలో ఉన్నా కూడా ఆరులైన రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్,జూకంటి పద్మ, నాయకురాలు అనిఫా, శ్రీవాణి, వనజ,సమ్మక్క,నాయకులు కుమారస్వామి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల పేరిట ఆక్రమణలు...

## ఒంగోలు కమిషనర్ కు ఫిర్యాదు



పొదిలి సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : ఒంగోలు నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ పులి వెంకటేశ్వరరావు గారిని కలిసి దివ్యాంగుల పేరిట ఆక్రమణల మీద చర్యలు తీసుకోవాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్. కాలేషా గారు.. వివరాలలోకి వెళితే... కమిషనర్ మునిసిపల్ నగరపాలక సంస్థ పరిధిలో పలువురు అక్రమ నిర్మాణాలు చేపట్టి మునిసిపల్ ప్లానింగ్ సిబ్బంది అండదండలతో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా ఒంగోలు మునిసిపల్ నగరపాలక సంస్థ కార్యాలయ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. అందువలన ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కొంతమంది అధికారుల వల్ల వివాదాస్పదమవుతుంది. ప్రముఖ దినపత్రికలలో రోజువారి కథనాలు ప్రచురిత మవుతున్నాయి. మునిసిపల్ ప్లానింగ్ సిబ్బంది ఆఖరుకు దివ్యాంగులను కూడా వదలకుండా వాడుకుంటూ కాసుల కక్కుర్తి కోసం వాడుకుంటున్నారంటే సిగ్గుచేటు. ఇదంతా తమరికి ఎందుకు చెబుతున్నామో ఒకసారి పరిశీలించగలరు. ఒంగోలు నగర నడిబొడ్డున నిత్యం రద్దీగా ఉండే శ్రీ దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న మెప్మా మహిళా మార్ట్ ఎదురు మురుగునీరు పారే కాలువ మీద ఒంగోలు మునిసిపల్ ప్లానింగ్ సిబ్బంది కొంతమంది దివ్యాంగులను అడ్డం పెట్టుకొని కాలువ మీద కొన్ని షాపులను గత ఎన్నికలకు ముందు నిర్మాణాలను చేపట్టడంతో అది కాస్త వివాదాస్పదంగా మారి ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్రమ నిర్మాణాలను నిలిపివేశారు. మరలా కొంతమంది అవినీతి అధికారులు అవగాహన లేని కొంతమంది దివ్యాంగులను ఉరికొల్పి అక్రమ నిర్మాణాలను దగ్గర ఉండి చేపట్టడం జరుగుతుంది. ఇలాంటి ఘటనలు మంచిది కాదు. ఎప్పటికప్పుడు గతంలో కూడా కొంతమంది దివ్యాంగ సంఘాలు దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా మునిసిపల్ షాపుల రిజర్వేషన్ ప్రకారం షాపులను కేటాయించమని ఇలాంటి అక్రమ నిర్మాణాలను దివ్యాంగులకు ఆపాదించి దివ్యాంగులను అవమానపరచవద్దని గతంలో వినతి పత్రాలు కూడా ఇవ్వటం జరిగింది. మున్సిపల్ కమిషనర్ బదిలీ అవ్వటంతోటే మరలా మేమున్నాము అని మునిసిపల్ ప్లానింగ్ సిబ్బంది కొంతమంది దివ్యాంగులను పిలిపించుకొని మరల అక్రమ నిర్మాణాలకు పునుకున్నది. తమరు కొత్తగా విధుల్లో చేరారని తెలిసి తమ దృష్టికి పై విషయాలన్నిటినీ తీసుకు వస్తున్నాము. కనుక తమరైన దివ్యాంగుల మాటున జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే విచారించి శాఖ పరమైన చర్యలతో తో పాటు జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరటం జరిగింది. దీనితోపాటు గతంలో ప్రముఖ దినపత్రికలలో వచ్చిన కథనాలను కూడా జత చట్టం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గారి దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బణవత్ వెంకటేశ్వరరావు, వి.హెచ్.పి. ఎస్. నగర అధ్యక్షులు ఉలిచి కోటేశ్వరరావు,రాజేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి

## 15 వర్ధంతి కి నివాళులర్పించిన కందుల వేణు వర్ధన్ .



పొన్నూరు సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి యెడుగూరి సందింటి రాజశేఖర రెడ్డి 15 వర్ధంతి ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు,అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు. సోమవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద యెడుగూరి సందింటి రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ యెడుగూరి సందింటి రాజశేఖర రెడ్డి 1949 జూలై 08 వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగులోని కాంప్బెల్ మిషన్ ఆసుపత్రిలో జన్మించారు కడప లోక్ సభ నియోజకవర్గం నుంచి 4 సార్లు ఎన్నికయ్యారు పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 6 సార్లు విజయం సాధించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నేత గా 2 సార్లు పనిచేశారు ఆయన అధికారంలొ ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా ఎంతో మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లు ఇంజనీర్లు డాక్టర్లు అయ్యారు ఆరోగ్య శ్రీ 108 ద్వారా ఎంతో మంది పేదలకి ప్రజలందరికి ఎనలేని సేవలు చేసిన మహోన్నత వ్యక్తి యెడుగూరి సందింటి రాజశేఖర రెడ్డి యెడుగూరి సందింటి రాజశేఖర రెడ్డి సెప్టెంబర్ 02 2009 మరణించారు యెడుగూరి సందింటి రాజశేఖర రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యతలు 2 సార్లు స్వీకరించారు ఎంతటి కష్టంలో ఉన్న వారి నైనా చిరు నవ్వుతో పలకరించి ఆహ్వానించి వారి కష్టాన్ని తొలగించే వ్యక్తి యెడుగూరి సందింటి రాజశేఖర రెడ్డి అనీ కందుల వేణు వర్ధన్ కొనియాడారు.

## నదీ పరివాహక ప్రాంతాల్లో పరీక్షించిన మక్తల్ ఎమ్మెల్యే

-కృష్ణా నది తీర ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలి

-కృష్ణా, నర్వ, ఆత్మకూర్, అమరచింత మండలాల్లో

విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే వాకిటి

-అలుగు పారుతున్న చెరువుల పరిశీలన



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం ఆయన కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. తీర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదికి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. తీర ప్రాంతాల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన నర్వ మండలంలోని యాంకీ గ్రామంలో పర్యటించారు. అలుగు పారుతున్న చెరువును పరిశీలించి అక్కడి రైతులతో కాసేపు ముచ్చటించారు. చెరువు పూర్తిగా నిండడంతో ఈసారి పంట పొలాలకు సాగునీరు సమృద్ధిగా వస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అక్కడి నుండి ఎమ్మెల్యే ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఆత్మకూరు పరమేశ్వర స్వామి చెరువును పరిశీలించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమరచింత మండల కేంద్రంలో ఆయన



పర్యటించారు. అమరచింత పెద్ద చెరువు నిండి అలుగు పారుతుండడం తో చెరువు దగ్గరికి స్థానిక మత్స్యకారులు, రైతులతో కలిసి వెళ్లి పరిశీలించారు. పెద్ద చెరువు నిండడంతో సాగునీరుకు వచ్చే యాసంగిలో ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయకట్టు రైతులు ఎమ్మెల్యేతో అన్నారు. పెద్ద చెరువు నిండడంతో చేపలు పెంచుకునేందుకు తమకు ఉపయోగపడుతుందని మత్స్యకారులు ఎమ్మెల్యేతో చెప్పి సంతోషం వ్యక్తం చేశారు. పెద్ద చెరువులో ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు. అమరచింత పట్టణంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే స్వయంగా పర్యటించి ఇల్లు కోల్పోయిన బాధితులకు భరోసా ఇచ్చారు. ఆదివారం రాత్రి కూలిన మట్టిమిద్దెల ఇండ్లను పరిశీలించి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఇటీవల



మృతి చెందిన కాంగ్రెస్ నాయకుల ఇళ్లకు వెళ్లి కుటుంబాలను పరిశీలించి కాంగ్రెస్ తరఫున ఆ కుటుంబాలను ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. బోయ చిరంజీవి మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ ఇంటికి వెళ్లి ఆ యువకుని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు అమరచింత నర్వ మండల కాంగ్రెస్ నేతలు జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ అమరచింత ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు అరుణ్ కుమార్ మక్తల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసీరాజ్ యాదవ్ ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా పెద్ద చెరువు ఆయకట్టు అధ్యక్షులు పోసిరి గారి విష్ణు మత్స్య సహకార సంఘం నాయకులు రవికాంత్ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రకాశం శ్యామ్ కుమార్ హనుమంతు నాయక్ దిన్ కుమార్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడ్డాది నాగమణి గారి వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



సెప్టెంబర్ సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాదు వాస్తవ్యులు కీర్తిశేషులు స్వర్గీయ శ్రీమతి వడ్డాది నాగమణి గారి వర్ధంతి సందర్భంగా వారి భర్త వడ్డాది నియోగి గారు నిరుపేదలకు భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ భోజనం పంపిణీ ఫౌండేషన్ టీం పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో పేద పిల్లల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ భోజనాన్ని అందుకున్న పేద పిల్లల తరఫున నాగమణి గారి కుటుంబం చల్లగా ఉండాలని ఫౌండేషన్ అధ్యక్షుడు ఐదు నిమిషాలు మౌనవ్రతం పాటించి తదుపరి బూతులు పంపిణీ చేయడం జరిగింది.

## చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వడ్ల నందు



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఘనంగా జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి. వికారాబాద్ కోఆర్డినేటర్ వడ్ల నందు వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిపిన శంకర్పల్లి డిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై, బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే "కేఎస్ రత్నం..కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, సీనియర్ నాయకులు కేపీ రాజు, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మదిలో చెరగని ముద్ర వైయస్సార్





నార్పల సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : వైయస్సార్సీపి అనంతపురం నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో సింగనమల మండల కేంద్రంలో వైయస్సార్ 15వ వర్ధంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి, వీరాంజనేయులు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమ పథకాలతో, రాష్ట్ర అభివృద్ధి పనులతో రాష్ట్ర ప్రజల హృదయాల్లో వైయస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. రైతులకు రుణమాఫీ తో పాటు ఉచిత విద్యుత్తు అందించారని తెలిపారు. మైనార్టీలకు రిజర్వేషన్లు, పేదలకు పక్కా ఇల్లు, ఆరోగ్యశ్రీ, పక్కా ఇల్లు నిర్మించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో చంద్రబాబు అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ప్రజలకు మధ్య పెడుతూ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి, తండ్రికి తగ్గ తనయునిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి హామీ ఇస్తే తప్పకుండా నెరవేర్చుతాడని ప్రజల్లో నిలిచిందని, రాష్ట్ర ప్రజలకు త్వరలో మంచి రోజులు వస్తాయని ఆయన తెలిపారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని బైక్ ర్యాలీ..





పొన్నూరు సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు, పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు యన్నం నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పొన్నూరు పట్టణంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పొన్నూరు తెలగపాలెం శ్రీ రామ మందిరం దగ్గర నుంచి భారీ బైక్ ర్యాలీతో అంబేద్కర్ సెంటర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర భారీ కేక్ కటింగ్ కట్ చేసి పలువురుకు పంచిపెట్టారు. పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు రాధా రంగా, మెగాఫ్యామిలీ అభిమానులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## హసన్ పర్తి లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘన నివాళులు



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : ఉమ్మడి రాష్ట్రముఖ్యమంత్రిగా సంక్షేమాభివృద్ధికార్యక్రమాలతో పేదలను ఆదుకున్న ఆపద్బాంధవుడు, ప్రజాసేవలోనే తుదిశ్వాస విడిచిన అమరవీరుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ 66 డివిజన్లో వైయస్సార్ స్మరించుకుంటూ ఘన నివాళులు.అర్పించిన కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ దేవస్థానం చైర్మన్ జన్ను రవీందర్. దేవస్థాన డైరెక్టర్ ఆరేళ్ల వెంకటస్వామి. మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్. మాజీ జెడ్పిటిసి పోతరాజు ప్రభాకర్. పెద్దమ్మ నరసింహ రాములు. ముసుగు సదానందం.శీలం రమేష్. డివిజన్ యూత్ ప్రెసిడెంట్ తాళ్ల మధు. మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బిగుళ్ల సురేష్.జన్ను యాదగిరి. బొల్లె రంజిత్. పరుష సతీష్. తదితరులు పాల్గొన్నారు

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-నేడు,రేపు,ఎల్లుండి రాష్టంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : వర్ధన్నపేట నియోజకవర్గ మరియు వరంగల్ నగర ప్రజలందరికీ నా యొక్క నమస్కారం గత మూడు రోజులుగా రాష్టం వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రజలను కోరారు భారీ వర్షాలతో వాగులు,వంకలు పొంగి పొర్లు తున్నాయి. అందువలన ప్రజలు మరియు రైతులు అత్యవసరం అయితేనే ఇంటి నుండి బయటకు రావాలని, విద్యుత్ స్తంభాలు తాకరాదు, చెట్ల కింద, శిధిలా భవనాల కింద లోతట్టు ప్రాంతాలలో ఉండకూడదు, అత్యవసర సమయాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇస్తే అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపడతారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎదైనా ఇబ్బందులు ఉంటే నా డైలీ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి కాల్ చేస్తే నా వ్యక్తిగత సహాయక సిబ్బంది మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయక చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలియజేశారు

## వై రమేష్ గారి పుట్టినరోజు సందర్భంగా

# నిరుపేద పిల్లలకు భోజనం పంపి



పొదిలి సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : విజయవాడ వాస్తవ్యులు శ్రీ వై రమేష్ గారి పుట్టినరోజు సందర్భంగా వారి సతీమణి వై జావళి గారు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం వసతి కల్పించమని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పొదిలి కాలేజ్ రోడ్డులోని ఒక ఏరియాలో నిరుపేద పిల్లల మధ్యలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పించి తదుపరి భోజనం పంపిణీ చేయడం జరిగింది భోజనం అందుకున్న పేదలు రమేష్ గారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మారెడ్డి, రాధా, నమోదు, శ్రీను పాల్గొన్నారు

# డాక్టర్ వైయస్సార్ వర్ధంతికి ఘన నివాళులు



వేటపాలెం, సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : దివంగత ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతికి వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులను అర్పించారు. రామన్నపేట లోని ఆమె ఇంటి వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు. అలాగే దేశాయిపేట పంచాయితీ లో ఉన్న వృద్ధ అనాధాశ్రమంలో సుమారు 30 మందికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నేళ్లయినా వైయస్సార్ పాలన మరువలేనిదన్నారు. వైయస్సార్ తన జీవితాంతం రైతుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, మహిళల కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తిగా ఆమె కొనియాడారు. కార్యక్రమంలో శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షులు గుమ్మడి సుశీల, మాజీ ఎంపిటిసి పద్మజ, బండ్ల విజయ, రామలక్ష్మి, ప్రసన్నలక్ష్మి, పద్మ, రమాదేవి, రేణుక, హైమావతి, రిషిత తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్న ప్రణవ్..



హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : కొత్తకొండ వీరభద్రున్ని దర్శించుకున్న ప్రణవ్ హుజురాబాద్ ప్రజలు సుభిక్షంగా ఉండాలి. కాలి నడకన మంత్రితో గుట్టపైకి ఎక్కి పూజలు చేసిన ప్రణవ్. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి నక్షత్ర మాలధారణ విరుముడి కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ పాల్గొన్నారు.అనంతరం ఆలయంలో ప్రణవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొండపై కొలువై ఉన్న శివలింగాన్ని మెట్లమార్గం ద్వారా మంత్రితో కాలినడకన వెళ్లి దర్శించుకున్నారు.హుజురాబాద్ ప్రజలు సుభిక్షంగా,పాడి పంటలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

## కుడ్గి ఎన్టీపీసీ లో జరిగిన ఇంట్రా రీజియన్ స్పోర్ట్స్ మీట్-2024

## రామగుండం ఎన్టీపీసీ 1వ స్థానాన్ని కైవసం చేసుకుంది.....




రామగుండం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ :.ఎన్టీపీసీ కుడ్గి లో ఇంట్రా రీజియన్ స్పోర్ట్స్ మీట్-2024 లో రామగుండం ఎన్టీపీసీ 1వ స్థానాన్ని కైవసం చేసుకుంది. రామగుండంలో ఇంట్రా రీజియన్ స్పోర్ట్స్ మీట్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలు ఆర్ హరీష్ నేతృత్వంలోని బ్యాడ్మింటన్‌లోని ఎన్టీపీసీ కుడ్గిలో జరిగిన ఇంట్రా రీజియన్ స్పోర్ట్స్ మీట్-2024లో తెలంగాణ 1వ. స్థానాన్ని కైవసం చేసుకుంది. తమ 100 పర్సెంట్ ను అందించి, ప్రారంభం నుండి అన్ని గేమ్‌లను గెలిచిన జట్టు సభ్యులు పి రాజేష్, కె రవిబాబు, శోబన్ బాబు ఎం, పి వీరబాబు, సోహన్ సింగ్. లాన్ టెన్నిస్‌లో ఒక జట్టు ఇంట్రా రీజియన్ స్పోర్ట్స్ మీట్-2024లో రామగుండం ప్రాతినిధ్యం వహించింది. కేదార్ రంజన్ పాండు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జట్టు విజయం సాధించినందుకు అభినందించారు, వారి దినచర్యలో మరిన్ని క్రీడలను చేర్చుకునేలా ఉద్యోగులందరినీ ప్రేరేపించారు.




## చిరస్మరణీయుడు వైయస్సార్

# ఘనంగా వైఎస్ఆర్ 15 వ వర్ధంతి వేడుకలు



నందలూరు, సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆయనను ఆదరించి, ప్రేమించే ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సిద్ధవరం గోపిరెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి15 వ వర్ధంతి సందర్భంగా సిద్దవరం గోపిరెడ్డి ఆధ్వర్యంలో బస్టాండు సమీపంలో ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిద్ధవరం గోపిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ మరియు బడుగు బలహీన వర్గాలకు, సామాన్య ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఎన్నో మహోన్నతమైన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు చేసినటువంటి గొప్ప స్ఫూర్తి ప్రదాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అటువంటి గొప్ప నేతను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. నేడు ఆయన తనయుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా సంక్షేమానికి అహర్నిశలు పాటుపడుతున్నారని అన్నారు. కావున అన్నివేళలా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరు ఆయన వెంట ఉండి పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంపా సుధాకర్, వైయస్సార్ సిపి నాయకులు గొబ్బిళ్ళ త్రినాథ్, నడివీధి సుధాకర్, హెచ్. ఆనంద్ కుమార్,గీతాల నరసింహారెడ్డి, సోమిశెట్టి ప్రభాకర్, పెనుబాల నాగసుబ్బయ్య, గుండు మల్లికార్జున రెడ్డి, మోడపోతుల సుధా, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, పాటూరు నరసింహారెడ్డి, ఆకేపాటి ను జగదీశ్వర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి,రమేష్ రెడ్డి, ఆర్టీసీ నరసింహారెడ్డి,భాస్కర్ యాదవ్, మధు యాదవ్, షావలి, హస్తవరం సుబ్బరామిరెడ్డి,మహబూబ్ బాషా,మధురాజు, నాగేశ్వర్ రెడ్డి, ముమ్మడిశెట్టి సుధాకర్, పుత్తా శంకర్, పనతల గంగయ్య, మోషే, తదితరులు పాల్గొన్నారు.

# భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం.

**-గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి..!!**

**- వికారాబాద్ జిల్లాఎస్పీ కే. నారాయణ రెడ్డి ఐ.పీ.ఎస్..!!**



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి. కే. నారాయణ రెడ్డి,ఐ.పి.ఎస్. మాట్లాడుతూ పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు అధికారులకు సులువుగా ఉంటుందని , ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాల ఏర్పాటు సమాచారం ఆన్లైన్ లో పొందుపరిచి పోలీసుస్టేషన్ల లో సమాచారం ఇవ్వాలని అందుకోసం తమ తమ కంప్యూటర్ లు , మొబైల్ ఫోన్స్ నందు ఆన్లైన్ అప్లై చేసుకోవాలి అని అన్నారు. గణేష్ మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి నిమిత్తం ఈ లింకు ద్వారా సంప్రదించగలరు అని తెలిపినారు. వినాయక మండపాల నిర్వాహకులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేయడం జరిగింది. మండపం ఏర్పాటు చేసే సమయం లో షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించి పలు జాగ్రతలు పాటించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి మరియు తమ పరిధిలోని పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ లు కల్గి ఉండాలి.

**మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు.**

గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్లు ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలి. నిర్వాహకులు తప్పనిసరిగా తమ మండపాలలో పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ ది8712670056 సమాచారం అందించాలని సూచించారు.

## తామరాడలో గరుత్మంతుడి విగ్రహావిష్కరణలో

# పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు



కాకినాడ జిల్లా, కిర్లంపూడి, సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి ద్వార పాలకుడు గరుత్మంతుడి విగ్రహావిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి దంపతులు హాజరయ్యారు. అనంతరం నెహ్రూ కుమార్తె అల్లుడు తోట సర్వారాయుడు సునీత దంపతులు తామరాడ మాజీ సర్పంచ్ గోకేడ రాంబాబు రూపలత సుదర్శన యాగం నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు తామరాడ మాజీ సర్పంచ్ అనుకూల శ్రీకాంత్, ఎంపీటీసీ సభ్యులు గోకేడ రాజా, గ్రామ సర్పంచ్ తోట అయ్యన్న, హై స్కూల్ కమిటీ చైర్మన్ వెలుగుంటి శ్రీను, పంచాది నానాజీ పసుపులేటి శివ, పెద్దిరెడ్డి రాంబాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## మట్టి గణపతులను పూజిద్దాం.

# పర్యావరణాన్ని రక్షించుకుందాం.

తయారీ యాజమాన్యాన్ని అభినందించిన ఎమ్మెల్యే నాయిని





హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : మట్టిగణపతులను తయారు చేసి, పూజించాలని జి ఎస్ కే ఆర్ట్స్ (గ్రాఫ్ట్స్) వారిని అభినందించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ అంబేద్కర్ సెంటర్ ఎల్ఐసి భవనం పక్కన ఏర్పాటు చేసిన మట్టి గణనాధుల విక్రయ కేంద్రాన్ని వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. 10ఏళ్లుగా గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన అందిస్తూ,మట్టి గణనాథులను తయారుచేసి పర్యావరణ రక్షించడంలో ముందుకు వచ్చిన ముల్కనూర్ వాస్తవ్యులు గొట్టే శివ ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని తద్వారా పర్యవారణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. మట్టి గణనాధునికి కొబ్బరికాయ కొట్టి పూజ చేశారు. ఎమ్మెల్యే ని యాజమాన్యం ప్రత్యేకంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రైవర్ అజాగ్రత్త వల్ల రామవరం

# శివారుణ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : అనగా దివి 01.09.2024 వ తేదీ ఉదయం 5-00 గంటలకు కొనాల సాయి మణికంట రెడ్డి మరియు అతని స్నేహితులు రెండు మోటార్ సైకిల్ లపై అనపర్తి నుండి నర్సీపట్నం వెళ్ళుచు మార్గ మధ్యలో జగ్గంపేట మండలం, రామవరం గ్రామ శివారున పెట్రోల్ బంకు వద్దకు వచ్చేసరికి 39 3621 నెంబర్ గల హోండా షైన్ మోటార్ సైకిల్ నడుపుతున్న కొనాల సాయి మణికంట రెడ్డి, శ్రీనివాస రెడ్డి, 25 సం. లు, లక్ష్మి నరసాపురం గ్రామము, అనపర్తి మండలం మరియు అతని వెనుక కుర్చుని ఉన్న కర్రి విజయదుర్గా రెడ్డి , వెంకట రెడ్డి, /25 సం. లు, లక్ష్మి నరసాపురం గ్రామము, అనపర్తి మండలం వాళ్ళు టాయిలెట్ కోసం -16 రోడ్ ప్రక్కన ఆగగా వారి వెనుకనుండి వస్తున్న 5239 నెంబర్ గల బోలోరో వాహనము డ్రైవర్ తన వాహనమును అతి వేగముగా, అజాగ్రత్తగా నడిపి వారిని డీ కొనగా కొనాల సాయి మణికంట రెడ్డి కి రక్తపు గాయాలై అక్కడికి అక్కడే చనిపోయినాడు. అతని వెంట ఉన్న కర్రి విజయదుర్గా రెడ్డి అను ఆసామి కి రక్తపు గాయాలు అయ్యి జగ్గంపేట గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించగా వైద్యం చేసి మెరుగైన వైద్యం కోసం కాకినాడ కి తరలించినారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.

## నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామ ప్రజలంతాభారీ

# వర్షాల నేపధ్యంలో అప్రమత్తంగా ఉండాలి..!!

**-అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలి..!!**

**-నవాబుపేట్ మండల్ఎంపీడీవో అనురాధ..!!**



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : నవాబు పేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నవాబుపేట ఎంపీడీవో అనురాధ సూచించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నదులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో తెలిపారు. ఆమె మాట్లాడుతూ వాగులు నిండి రోడ్లపై పలుతున్న శు భ సందర్భంగా గ్రామాల ప్రజలు ఎవ్వరు దగ్గరకు వెళ్ళకూడదని అన్నారు. మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు ఉండి గ్రామంలోని సమస్యలు వెంటనే తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. అదేవిధంగా చెరువులు పూర్తిగా నిండి అలుగులు పోస్తున్నందున ఎవ్వరు కూడా చెరువుల దగ్గరకు వెళ్ళకూడదు. కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దు, దాటడానికి ప్రయత్నం చేయవద్దు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండి. పాత ఇళ్లలో నివసిస్తున్న వారు తక్షణమే ఇంటిని విడిచి సమీపంలోని ప్రభుత్వ భవనాలు, పాఠశాలలో ఆశ్రయం పొందాలి. పాత గోడల దగ్గరకు వెళ్ళవద్దు. కరంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దు. ముఖ్యంగా చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వద్దు. రైతులు తమ పంట పొలాలలో, చేలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించుకోండి. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు స్థానికంగా అందుబాటులో ఉంటూ అవసరమైన వారికి అండగా ఉండండి. అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అనురాధ ఆదేశించారు.

## 15 లక్షల జనాభా ఉన్న నేతకానీ

# జాతిని సపరేట్ గా గుర్తించాలి

## డా జాడి రామరాజు నేత



సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : సోమవారం రోజున ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో డా జాడి రామరాజునేత మాట్లాడుతూ చట్ట సభలోకి వెళ్ళంటే మాదిగ మాల కులాలను గుర్తించినట్టే 15 లక్షల జనాభా కలిగి ఉన్న నేతకానీ జాతిని రాజకీయ పార్టీ లు గుర్తించాలంటే నేతకులస్థులు పార్టీలకు అతీతంగా పోరాటం చెయ్యక తప్పదని అన్నారు ఇప్పటికైనా నేతకానీ హక్కులు సాదించాలి అదే విదంగా నేతకానీ జాతికోసం అనేక సంఘాలు ఏర్పాటుచేసినప్పటికీ మన జాతిని గుర్తించమని పోరాటం చేసిన నాయకులు లేకపోవడం కూడా బాధాకరం అని అన్నారు ఇప్పటికైనా గోదావరి పరిహారక ప్రాంతాలలో నివసించేజాతి నేతకానీ లు మాత్రమే కానీ నేతకానీ జాతిని కనుమరుగు చెయ్యడం మాల మాదిగలు కంకణ బద్దులై పని చెయ్యడంవలన ఈ రోజు వరకు నేతకానీ జాతి గుర్తింపు రాకపోవడానికి ప్రధాన కారణం అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ చేస్తే మాల సబ్ కులం లో కాకుండా నేతకానీ జాతిని సపరేట్ గా గుర్తించి మాల మాదిగ ఎమ్మెల్యే ఎంపీ టికెట్స్ ఇచ్చి చట్ట సభ లోకి పంపినట్టు మానేతకానీ జాతిని సపరేట్ గా గుర్తించే వరకు నేతకానీ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమం చేస్తామని మాజీ ఎంపీపీ డా జాడి రామరాజు నేత అన్నారు

## అభివృద్ధి కారకుడుస్వర్ణాంధ్ర

# సృష్టికర్త,నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు

తాళ్లూరులో ఘనంగా సీఎంగా చంద్రబాబు ప్రమాణం చేసి 30 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంలో ఘనంగా వేడుకలు



కాకినాడ జిల్లా, గండేపల్లి, సెప్టెంబర్ 02 జనం రిపోర్టర్ : గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 1995 సెప్టెంబర్ 1వ తేదీన మొట్టమొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటికీ 30 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో తాళ్లూరు ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పి. వెంకటేశ్వరరావు, తాళ్లూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, జాతీయ టిఎన్టిఈసి కార్యనిర్వాహకార్యదర్శి దాపర్తి సీతారామయ్య మాట్లాడుతూ చంద్రబాబు ఒక విజన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉమ్మడి, నవ్యాంధ్ర రాష్ట్రాలను పరిపాలించిన ఏకైక ముఖ్యమంత్రి అనిప్రజా సమస్యలపై అవగాహన కలిగిన నాయకుడు అని భవిష్యత్తుపై ప్రణాళిక అభివృద్ధి కారకుడు స్వర్ణాంధ్ర సృష్టికర్త నవ్యాంధ్ర నిర్మాత రేపటి తరాలకు దశ దిశ నిర్దేశం చేయగలిగిన అప్పటి ఇప్పటి ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు.1995 సెప్టెంబర్ 1 న ఆయన మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన సాధించిన రాష్ట్ర ప్రగతి చెబుతోంది ఆయన ఏమిటో రాష్ట్రంలో ఆయన నిర్మించిన పునాదిరాళ్లు చెబుతాయి. అభివృద్ధి అంటే ఏమిటో అప్పటి వారికి తెలియనిదా. చరిత్ర తిరగరాస్తారని ఆయన చరిత్ర పుటల్లో నిలుస్తారని ఆయన ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారని ఆయన రికార్డు పదిలం అది ఆయన సొంతం అది ఎప్పటికీ ఎవ్వరూ తిరగ రాయలేరు అని అన్నారు. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే పార్టీని తన భుజస్కందాలపై వేసుకుని అలుపెరుగని యోధుడిలా పార్టీని కార్యకర్తలను కార్యదీక్షకుడై నడిపిస్తూ చెరగని ప్రజాభిమానాన్ని పొందుతూ నాటికి నేటికి పసుపు జెండా రెపరెపలుకి కారకుడు. తెలుగు తమ్ముళ్ళు, ఆడపడుచులు గర్వంగా చెప్పుకునే నాయకుడు చంద్రబాబు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు కోండ్రు అప్పలరాజు, పి సూరిబాబు, బొడ్డు వీరబాబు, మద్దిపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

